PRGI RNI : TGTEL/25/A5065

vaartha sandhya

# వార్త సంధ్య

తెలుగు దిన పత్రిక

నిజం నిర్భయంగా మీ ముందుకు

vaarthasadhya@gmail.com

epaper.vaarthasadhya.com

విలేకరులు కావలెను!

మా వార్త సంధ్య పత్రిక మరియు CM NEWS TV టీవీ కోసం తెలంగాణ & ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్ & అమరావతి మరియు జిల్లాల వ్యాప్తంగా కావలెను.

CM NEWS For The People

విద్య, వైద్య, ఆరోగ్య, సామాజిక, రాజకీయ మరియు ప్రజా సమస్యలపై పరిశోధనాత్మక వార్తల సేకరణ కొరకు జిల్లా స్థాయి విలేకరులు కావలెను.

ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి

7396122101 9951751662

Published From : Rangareddy VOLUME : 01 Issue : 258 Tuesday, 8-09-2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

Hyderabad, Mahbubnagar, Medak, Nalgonda, Nizamabad, Adilabad, Karimnagar, Warangal, Khammam, Bhadradri Kothagudem , Mahabubabad, Medchal--Malkajgiri, Yadadri Bhuvanagiri, Suryapet, Siddipet

## ఆడవారిని కించపరిస్తే సహించేదిలేదు




- అసభ్య పదజాలంతో విమర్శలు సరికాదు
- మహిళల్ని అవమానిస్తే చట్టం ఊరుకోదు
- మనందరి ఇళ్లలో తల్లి, అక్కాచెల్లెళ్లు ఉన్నారు
- అలాంటి వ్యాఖ్యలు చేసేటప్పుడు ని వారిని గుర్తుచేసుకోండి
- ఉదయనిధి స్టాలిన్‌కు సీఎం విజయ్ పరోక్ష హెచ్చరిక
- త్రిషపై వ్యాఖ్యల వివాదానికి ఘాటుగా ప్రతిస్పందన

## నేపాల్ మరణాలు 1,355





- దాదాపు 5 వేల మంది ఆచూకీ గల్లంతు
- 13,396 మందిని రక్షించిన సహాయక బృందాలు
- మృతదేహాల గుర్తింపులో తీవ్ర ఇబ్బందులు
- డీఎన్ఏ నమూనాలతో మృతుల గుర్తింపు
- వెయ్యికిపైగా అనామక మృతదేహాలకు అంత్యక్రియలు
- సొరంగాల్లో చిక్కుకున్న వారి కోసం గాలింపు
- భారత్, చైనా నిపుణుల సహాయక చర్యలు
- చైనా, టిబెట్‌లోనూ భారీ ప్రాణనష్టం




## పాకిస్థాన్ క్రికెట్‌లో మళ్లీ ఫిక్సింగ్ కలకలం..

- ఇద్దరు ఆటగాళ్ల ఫోన్లు స్వాధీనం!
- ఫిక్సింగ్ కోణంలో పీసీబీ అంతర్గత దర్యాప్తు
- లార్డ్స్ టెస్టు ఓటమి తర్వాత పరిణామాలపై అనుమానాలు
- కోచింగ్ సిబ్బందిపై వేటు.. ఏడుగురు ఆటగాళ్లకు ఉద్వాసన
- సెలక్షన్ ప్యానెల్ నుంచి తప్పుకున్న మిస్బా ఉల్ హక్
- ఇమామ్ గాయం తీరుపై అకిబ్ జావేద్ అనుమానం
- 2010 లార్డ్స్ టెస్టులోనూ ఫిక్సింగ్ కలకలం
- సల్మాన్ భట్, ఆసిఫ్, ఆమిర్ కెరీర్లను దెబ్బతీసిన ఫిక్సింగ్

## ఎమ్మెల్యేలను అడ్డుకోవద్దు






## బీజేపీ 'చలో అసెంబ్లీ'


- విడతల వారీగా ముట్టడికి ముస్నుందుకు
- అడ్డుకున్న పోలీసులు.. వాగ్వాదం... తోపులాట
- పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అరెస్ట్
- రోడ్డుపై పడుకుని వాహనాన్ని అడ్డుకున్న కార్యకర్తలు
- విరిగిన ఇద్దరు కార్యకర్తల చేతులు
- జనగామ జిల్లా బీజేపీ అధ్యక్షునికి తీవ్ర గాయాలు
- ఆమ్ ఆద్మీ మహిళా కార్యకర్త ఆత్మహత్యాయత్నం

హైదరాబాద్,

తెలంగాణ వర్షాకాల సమావేశాల వేళ బీజేపీ చేపట్టిన 'చలో అసెంబ్లీ' కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గన్ పార్కు వద్ద అమరవీరుల స్మారకానికి నివాళులు అర్పించిన అనంతరం బీజేపీ ఎంపీ నేతృత్వంలో నాయకులు, కార్యకర్తలు అసెంబ్లీ ముట్టడికి యత్నించారు. అసెంబ్లీ వైపు వెళ్లకుండా పోలీసులు రాంచందర్‌రావు నాయకత్వంలోని బీజేపీ శ్రేణులను అడ్డుకోవడంతో పబ్లిక్ గార్డెన్స్ పరిసర ప్రాంతాలు ఒక్కసారిగా రణరంగంగా మారాయి. సరూర్‌నగర్ మాజీ కార్పొరేటర్ -మిగతా 2 లో

# తెలంగాణకు చీకటిరోజు

## 4 కోట్ల ప్రజలకు ఇది అవమానం



- స్పీకర్‌పై తాతా మధు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన సీఎం
- సభా సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది
- అనుచిత భాషతో దూషించడం క్షమించరాని నేరం
- రాజకీయాలకతీతంగా ఘటనను ఖండించాలని పిలుపు
- కేసీఆర్ క్షమాపణ చెప్పాలి.. తాతా మధును బర్తరఫ్ చేయాలి
- ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి
- అదిరించి.. బెదిరించి వ్యవస్థలను లొంగదీసుకోలేరు
- బీఆర్ఎస్‌ది దళిత వ్యతిరేక ఆలోచన అంటూ సీఎం విమర్శలు

హైదరాబాద్

స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఖండించారు. సోమవారం అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ సభా సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సభలో సీఎం అయినా, సభ్యుడైనా సమానమేనని అన్నారు. స్పీకర్‌పై సభ్యసమాజం తలదించుకునేలా కొందరు మాట్లాడారని చెప్పారు. ఇది సభకు జరిగిన అవమానమని అన్నారు. రాష్ట్రంలోని నాలుగు కోట్ల మంది ప్రజలకు జరిగిన అవమానమనీ, తెలంగాణకు ఇది చీకటిరోజని చెప్పారు. -మిగతా 2 లో




## తెలంగాణలో 'సర్' పొడిగింపు..

- అక్టోబర్ 7 వరకు సవరణలకు అవకాశం
- సర్ నోటీసులకు ధ్రువపత్రాల సమర్పణకు గడువు
- ఓటును కాపాడుకునేందుకు మరో అవకాశం
- నోటీసులు, అభ్యంతరాల స్వీకరణకు నవంబర్ 5 వరకు గడువు
- బీఎల్‌వోలకు ధ్రువపత్రాల సమర్పణలో జాప్యం
- నవంబర్ 9న తుది ఓటర్ల జాబితా
- రాష్ట్ర ఎన్నికల అధికారి ప్రకటన

హైదరాబాద్:

తెలంగాణలో మరోసారి 'సర్' గడువును ఎన్నికల సంఘం పొడిగించింది. ఆఖరు తేదీ సమీపిస్తున్న వేళ ఓటరు జాబితాలో సవరణలు చేసుకునేందుకు అక్టోబర్ 7వ తేదీ వరకూ అవకాశమిచ్చింది. సర్ నోటీసులకు ధ్రువపత్రాలను సమర్పించి తమ ఓటును కాపాడుకునేందుకు ఈ గడువు ఇచ్చింది. నవంబర్ 9వ తేదీన ఓటర్ల తుది జాబితాను ప్రకటిస్తామని ఈసీ వెల్లడించింది. ఈ మేరకు సోమవారం రాష్ట్ర ఎన్నికల అధికారి ఓ ప్రకటన విడుదల చేశారు.ఓటర్ జాబితాలో పేరున్నా.. సర్ నోటీసులు అందుకున్న వారికి ఎన్నికల సంఘం శుభవార్త చెప్పింది. రాష్ట్రంలో మరోసారి సర్ గడువును పొడిగించింది ఈసీ. సర్ నోటీసులు, అభ్యంతరాల స్వీకరణ, బీఎల్‌వోలకు ధ్రువపత్రాల సమర్పణలో జాప్యం జరుగుతున్నందున తుది గడువును అక్టోబర్ 7వ తేదీ వరకూ పెంచింది. సర్ నోటీసులు, ఫిర్యాదులు, అభ్యంతరాల స్వీకరణకు నవంబర్ 5వ తేదీ వరకు సమయమిచ్చింది. నవంబర్ 9వ తేదీన ఓటర్ల తుది జాబితాను ప్రకటిస్తామని ఎన్నికల సంఘం పేర్కొంది.

# అసెంబ్లీ ప్రాంగణం రణరంగం

### తొలిరోజే ఉద్రిక్తత

- ఘర్షణకు దారితీసిన బిఆర్ఎస్ నిరసన
- టీషర్టులపై నినాదాలు ఉన్నాయంటూ సభలోకి రాకుండా అడ్డుకున్న పోలీసులు
- బిఆర్ఎస్ సభ్యులకు, పోలీసులకు మధ్య తోపులాట
- మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసుల దురుసు ప్రవర్తన
- సబితా ఇంద్రారెడ్డి జుట్టు పట్టుకున్నారని బిఆర్ఎస్ నేతల ఆగ్రహం
- తన చీర లాగేశారంటూ ఎమ్మెల్యే ని సునీతా లక్ష్మారెడ్డి కంటతడి
- అసెంబ్లీలోకి వెళ్లకుండా అడ్డుకోవడంపై హైకోర్టును ఆశ్రయించిన బిఆర్ఎస్

తెలంగాణ శాసనసభ వర్షాకాల సమావేశాల ప్రారంభ రోజునే ప్రతిపక్ష బిఆర్ఎస్ నిరసన తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. నల్ల టీషర్టులపై నినాదాలు ఉన్నాయనే కారణంతో అసెంబ్లీలోకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడం, ఈ క్రమంలో జరిగిన తోపులాటలో మహిళా ఎమ్మెల్యేలపై దురుసుగా ప్రవర్తించారనే ఆరోపణలు రాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేపాయి. ఈ పరిణామాలపై బిఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించడంతో పాటు రాష్ట్రవ్యాప్త ఆందోళనకు పిలుపునిచ్చింది.

/హైదరాబాద్:

శాసనసభ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే అసెంబ్లీ గేట్ వద్ద తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ బిఆర్ఎస్ సభ్యులు బ్లాక్ టీ షర్ట్ ధరించి అసెంబ్లీకి వచ్చారు. టీ షర్ట్‌పై నినాదాలు ఉండటంతో లోపలికి అనుమతించేది లేదంటూ పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఎమ్మెల్యేలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమను అసెంబ్లీలోకి అనుమతించాలని డిమాండ్ చేశారు. లోపలికి వెళ్ళేందుకు ప్రయత్నించిన సమయంలో

-మిగతా 2 లో






### శీతాకాలం వరకు
## రష్యాతో యుద్ధం

- యుద్ధంపై జెలెన్స్కీ కీలక వ్యాఖ్యలు
- కీవ్‌లో అమెరికా ప్రతినిధులతో భేటీ
- శాంతి చర్చల్లో పెద్దగా ముందడుగు లేదు
- యూరప్ మద్దతుపై ఉక్రెయిన్ ఆశలు
- గగనతల రక్షణకు ప్రత్యేక సహాయ ప్యాకేజీ
- ఇంధనం, ఎల్ఎన్‌జీ సరఫరాపైనా దృష్టి
- భూభాగ సమస్యపై జెలెన్స్కీ స్పష్టత
- మరోసారి సమావేశానికి అంగీకారం
- రాజీ తప్పదన్న అమెరికా ప్రతినిధులు




### అఫ్గానిస్థాన్‌లో 4.1 తీవ్రతతో
## భూకంపం

- తెల్లవారుజామున 5:36 గంటలకు ప్రకంపనలు
- 130 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం
- ప్రాణ, ఆస్తి నష్టం లేదని ప్రకటన
- లోతు ఎక్కువగా ఉండటంతో పరిమిత ప్రభావం
- భూకంప కార్యకలాపాలపై కొనసాగుతున్న పర్యవేక్షణ
- తీవ్రత, లోతు, సమయాన్ని వెల్లడించిన ఎన్‌సీఎస్
- భారీ నష్టం జరగలేదని అధికారుల స్పష్టీకరణ

# శీతాకాలం వరకు రష్యాతో యుద్ధం

- యుద్ధంపై జెలెన్స్కీ కీలక వ్యాఖ్యలు
- కీవ్‌లో అమెరికా ప్రతినిధులతో భేటీ
- శాంతి చర్చల్లో పెద్దగా ముందడుగు లేదు
- యూరప్ మద్దతుపై ఉక్రెయిన్ ఆశలు
- గగనతల రక్షణకు ప్రత్యేక సహాయ ప్యాకేజీ
- ఇంధనం, ఎల్ఎన్‌జీ సరఫరాపైనా దృష్టి
- భూభాగ సమస్యపై జెలెన్స్కీ స్పష్టత
- మరోసారి సమావేశానికి అంగీకారం
- రాజీ తప్పదన్న అమెరికా ప్రతినిధులు




కీవ్

అమెరికా ప్రతినిధులతో చర్చల తర్వాత రష్యాతో యుద్ధం శీతాకాలం వరకు కొనసాగే అవకాశం ఉందని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్స్కీ హెచ్చరించారు. ఆదివారం కీవ్‌లో అమెరికా ప్రత్యేక ప్రతినిధులు స్టీవ్ విట్‌కాఫ్, జారెడ్ కుష్నర్లతో చర్చలు జరిపిన తర్వాత రష్యాతో యుద్ధం ప్రస్తుతం శీతాకాలం వరకు కొనసాగేలా కనిపిస్తోందని పేర్కొన్నారు. ఇరుపక్షాలు చర్చలను సానుకూలంగా అంచనా వేసినప్పటికీ యుద్ధం ముగింపుపై పెద్ద పురోగతి ప్రకటించలేదు. విట్‌కాఫ్, కుష్నర్ మాస్కోలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను కలిసిన మరుసటి రోజు మొదటిసారి కీవ్‌కు వచ్చారు. అమెరికా భాగస్వాములతో ఒప్పందాలు కుదుర్చుకునేందుకు ఆశిస్తున్నామని, యుద్ధం శీతాకాలం వరకు కొనసాగితే యూరోపియన్ భాగస్వాముల మద్దతుపై ఆధారపడతామని జెలెన్స్కీ చెప్పారు. శీతాకాలపు సహాయ ప్యాకేజీలో గగనతల రక్షణ, ఇంధన సహాయం, అమెరికా ద్రవీకృత సహజ వాయువు వినియోగం ఉంటాయని తెలిపారు. భూభాగ సమస్యలు నాయకుల స్థాయిలోనే పరిష్కారం కావాలని జెలెన్స్కీ పునరుద్ఘాటించారు. త్వరలో మరోసారి సమావేశం కావడానికి ఉక్రెయిన్, అమెరికా, యూరప్ అధికారులు అంగీకరించారని తెలిపారు. ఇరుపక్షాలూ రాజీపడాల్సి ఉంటుందని, అర్థవంతమైన చర్చలు జరిగాయని, శాంతి పరిష్కారానికి అవసరమైన అంశాలు ఉన్నాయని విట్‌కాఫ్ అన్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నాలుగేళ్లకు పైగా కొనసాగుతోంది.

## అఫ్గానిస్థాన్‌లో 4.1 తీవ్రతతో భూకంపం

- తెల్లవారుజామున 5:36 గంటలకు ప్రకంపనలు
- 130 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం
- ప్రాణ, ఆస్తి నష్టం లేదని ప్రకటన
- లోతు ఎక్కువగా ఉండటంతో పరిమిత ప్రభావం
- భూకంప కార్యకలాపాలపై కొనసాగుతున్న పర్యవేక్షణ
- తీవ్రత, లోతు, సమయాన్ని వెల్లడించిన ఎన్‌సీఎస్
- భారీ నష్టం జరగలేదని అధికారుల స్పష్టీకరణ



అఫ్గానిస్థాన్‌లో సోమవారం తెల్లవారుజామున భూకంపం సంభవించింది. భారత కాలమానం ప్రకారం ఉదయం 5:36:23 గంటలకు భూమి కంపించింది. నేషనల్ సెంటర్ ఫర్ సీస్మాలజీ వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ భూకంపం రిక్టర్ స్కేల్‌పై 4.1 తీవ్రతగా నమోదైంది. చీజూ సమాచారం ప్రకారం, భూకంప కేంద్రం భూమికి 130 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు గుర్తించారు. దీని భౌగోళిక స్థానం 36.114లక్షల ఉత్తర అక్షాంశం, 70.820లక్షల తూర్పు రేఖాంశంగా నమోదైంది. భూకంపం కేంద్రం చాలా లోతులో ఉండటంతో దాని ప్రభావం తక్కువగా ఉండే అవకాశం ఉంది. ఈ ప్రకంపనలకు సంబంధించి ప్రస్తుతం ఎలాంటి అదనపు ప్రభావ వివరాలను అధికారులు వెల్లడించలేదు.

ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం లేదు

భూకంపం కారణంగా ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం లేదు. స్థానికంగా ఎలాంటి భారీ నష్టం సంభవించినట్లు కూడా నివేదికలు వెలువడలేదు. భూకంపం తీవ్రత 4.1గా నమోదైనప్పటికీ, దాని కేంద్రం భూమికి 130 కిలోమీటర్ల లోతులో ఉండటం వల్ల ప్రకంపనల ప్రభావం పరిమితంగా ఉండే అవకాశం ఉంది. భారత ప్రభుత్వానికి చెందిన నేషనల్ సెంటర్ ఫర్ సీస్మాలజీ దేశంతో పాటు పరిసర ప్రాంతాల్లో చోటుచేసుకునే భూకంప కార్యకలాపాలను నిరంతరం పర్యవేక్షిస్తుంది. భూకంపం సంభవించినప్పుడు దాని తీవ్రత, సమయం, లోతు, భౌగోళిక స్థానం వంటి వివరాలను చీజూ వెల్లడిస్తుంది. అఫ్గానిస్థాన్‌లో నమోదైన తాజా భూకంపానికి సంబంధించిన వివరాలను కూడా ఇదే విధంగా ప్రకటించింది. ప్రస్తుతం ఈ భూకంపం వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం లేదు. అయితే భూకంప కార్యకలాపాలపై సంబంధిత సంస్థలు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నాయి.

## బీజేపీ 'చలో అసెంబ్లీ'

(మొదటి తరువాయి)

ఆకుల శ్రీవాణితోపాటు ఎల్బీనగర్ ప్రాంతానికి చెందిన బీజేపీ నేత సామ రంగారెడ్డి తదితరులు అసెంబ్లీ ముట్టడికి యత్నించారు. రోడ్డుపై బైఠాయించేందుకు ప్రయత్నించగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. బీజేపీ కార్యకర్తలు విడివిడిగా, వ్యూహాత్మకంగా వివిధ మార్గాల గుండా అసెంబ్లీకి రావడంతో పోలీసులు వారిని నిలువరించేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. ఎట్టకేలకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావును పోలీసులు అరెస్ట్ చేశారు. ఈక్రమంలో ఆయన స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. ఆయన్ను తరలిస్తుండగా బీజేపీ ఎంపీ శ్రేణులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపాయి. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని తీసుకెళ్తున్న పోలీసు వాహనంపై బీజేపీ ఎంపీ, రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ కుండే ఎక్కడంతో పోలీసులు ఆయనను కిందకు లాగేశారు. ఈ సందర్భంగా జరిగిన తోపులాటలో పలువురు బీజేపీ కార్యకర్తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఇద్దరు కార్యకర్తల చేతులు విరగడంతో వెంటనే వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. జనగామ జిల్లా బీజేపీ అధ్యక్షుడు చౌద రమేష్ సున్నిత అవయవాలకు గాయాలు తగలడంతో ఆయన స్పృహ తప్పి పడిపోయారు. అమీర్‌పేట కార్పొరేటర్ సరళ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ప్ర భాగాడ్ కాలికి తీవ్ర గాయాలు అయ్యాయి.

నిరుద్యోగ జేఏసీ ముట్టడితో ఉద్రిక్తత

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో వైఫల్యాన్ని నిరసిస్తూ విపక్షాలతోపాటు వివిధ ప్రజా సంఘాలు తలపెట్టిన 'చలో అసెంబ్లీ' కార్యక్రమంతో హైదరాబాద్‌లో ఉత్కంఠ వాతావరణం నెలకొంది. అసెంబ్లీని ముట్టడించేందుకు నిరుద్యోగ జేఏసీ నాయకులు యత్నించారు. అయితే పటిష్ట బందోబస్తును ఛేదించుకుని అసెంబ్లీ వైపు వెళ్లిన ఆందోళనకారులను పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకుని అరెస్టు చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విపక్షాలు, నిరుద్యోగ జేఏసీ, పాలిటెక్నిక్ విద్యార్థుల నిరసనల నేపథ్యంలో అసెంబ్లీ పరిసర ప్రాంతాల్లో గంటల కొద్దీ తీవ్ర ట్రాఫిక్ జామ్ ఏర్పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అసెంబ్లీ ముట్టడికి ఆమ్ ఆద్మీ పార్టీ మహిళా నేత హేమ జ్వాలా యత్నించి, ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం కలకలం రేపింది. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది, పోలీసులు ఆమెను అడ్డుకుని అదుపులోకి తీసుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

# అసెంబ్లీ ప్రాంగణం రణరంగం

(మొదటి తరువాయి)

ఎమ్మెల్యేలు, పోలీసుల మధ్య తోపులాట జరిగింది. ఈ క్రమంలో బిఆర్ఎస్ నేతలు, పోలీసుల మధ్య వాగ్వాదం, తోపులాటకు దారితీసింది. పోలీసుల అభ్యంతరంతో మాజీ మంత్రి హరీశ్‌రావు, పలువురు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు టీ షర్టులు విప్పేశారు. బలియానపై ఉన్న హరీశ్‌రావు, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అసెంబ్లీ ప్రధాన ద్వారం వద్ద బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావును పోలీసులు అరెస్టు చేశారు. అసెంబ్లీ గేట్ వద్ద జరిగిన తోపులాటలో మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి అస్వస్థతకు గురయ్యారు. ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ నేతలకు గాయాలైనట్లు ఆ పార్టీ నాయకులు ఆరోపించారు. ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి చీరను పోలీసులు లాగారంటూ ఆమె తీవ్ర ఆవేదనకు గురై, అక్కడే కన్నీళ్లు పెట్టుకున్నారు. అదే సమయంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని జుట్టు పట్టుకుని బలవంతంగా వాహనంలోకి ఎక్కించారని బిఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల తరపున అసెంబ్లీకి హాజరయ్యేందుకు వచ్చిన మహిళా ప్రజాప్రతినిధులను ఇలా అవమానించడం ఏమిటని కేటీఆర్, హరీశ్‌రావు, బిఆర్ఎస్ నేతలు తప్పుపట్టారు.

**శాసనసభ కౌరవసభలా మారింది: హరీశ్‌రావు**

రాష్ట్ర శాసనసభ సమావేశాల వేళ తమ పార్టీ ప్రజాప్రతినిధులపై పోలీసులు అత్యంత దురుసుగా వ్యవహరించారని మాజీ మంత్రి, బిఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రధాన ప్రతిపక్షమైన బిఆర్ఎస్ సభ్యులు ఎవరూ సభలోకి అడుగుపెట్టకుండా అడ్డుకోవాలనే కుట్రతోనే రేవంత్ ప్రభుత్వం ఈ రకమైన అణచివేత చర్యలకు ఒడిగట్టిందని మండిపడ్డారు. ప్రతిపక్షం లేని సభను నడిపించుకోవాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు నిరసన టీషర్టులు ధరించి పార్లమెంట్‌కు వెళ్లినప్పుడు లేని తప్పు, తాము అసెంబ్లీకి నల్ల టీషర్టులతో వస్తే తప్పవుతుందా? అని ప్రశ్నించారు. తెలంగాణ శాసనసభ చరిత్రలో ఈరోజు ఒక చీకటి రోజుగా మిగిలిపోతుందని, ఇది అసలైన శాసనసభలా కాకుండా కౌరవసభలా మారిందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మాజీ మంత్రి సునీతా లక్ష్మారెడ్డి చీర లాగి, సబితా ఇంద్రారెడ్డి గొంతు నొక్కిన పోలీస్ అధికారులను, అలాగే మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిని కిందపడేసి హింసించిన ఖాకీలను సస్పెండ్ చేయడాలా అవతల ఉన్నా వదిలేది లేదని హెచ్చరించారు. ఆందోళనలో కేటీఆర్ చేయి, ముఖంపై గాయాలయ్యాయని, కనీసం ఆసుపత్రికి కూడా తరలించకుండా అడ్డుకోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు.

**హామీల అమలు ఏమైంది?: కేటీఆర్**

అసెంబ్లీ ప్రధాన గేటు వద్ద అరెస్టుకు ముందు గవర్నర్ వద్ద కేటీఆర్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీల అమలుపై అసెంబ్లీలో ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపిస్తామని హెచ్చరించారు. అభయహస్తం పేరుతో 100 రోజుల్లోనే 420 హామీలు నెరవేరుస్తామని చెప్పి, ప్రజలను నమ్మించి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 1000 రోజులు అవుతోందని, 100 రోజుల్లో ఇస్తామన్న రైతు భరోసా ఏమైందని కేటీఆర్ ప్రశ్నించారు.

రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు పిలుపు

అసెంబ్లీ ప్రాంగణం వద్ద తమ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించిన తీరును నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చింది. బిఆర్ఎస్ సభ్యులను అసెంబ్లీకి రాకుండా ప్రభుత్వం అడ్డుకుందని ఆ పార్టీ నేతలు ఆరోపించారు.

దీనిపై అక్కడక్కడ నిరసనలు తెలపాలని నేతలకు ఆ పార్టీ సూచించడంతో పలు నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ కార్యకర్తలు నిరసన బాట పట్టారు.

# ఆడవారిని కించపరిస్తే సహించేదిలేదు

- అసభ్య పదజాలంతో విమర్శలు సరికాదు
- మహిళల్ని అవమానిస్తే చట్టం ఊరుకోదు
- మనందరి ఇళ్లలో తల్లి, అక్కాచెల్లెళ్లు ఉన్నారు
- అలాంటి వ్యాఖ్యలు చేసేటప్పుడు వారిని గుర్తుచేసుకోండి
- ఉదయనిధి స్టాలిన్‌కు సీఎం విజయ్ పరోక్ష హెచ్చరిక
- త్రిషపై వ్యాఖ్యల వివాదానికి ఘాటుగా ప్రతిస్పందన



చెన్నై: మహిళల పట్ల అవమానకర, అసభ్య భాషను సహించేది లేదని తమిళనాడు ముఖ్యమంత్రి సి జోసెఫ్ విజయ్ స్పష్టం చేశారు. సోమవారం రాష్ట్ర శాసనసభలో మాట్లాడుతూ రాజకీయ విమర్శ సరైనదే కానీ మహిళలపై అపవాదు మాటలు, ద్వంద్వార్థ వ్యాఖ్యలు ఉండకూడదని హెచ్చరించారు. తన రాజకీయ విజయానికి మహిళలే ప్రధాన కారణమని ఆయన అన్నారు. మాట్లాడే స్వేచ్ఛ అందరికీ ఉందని, కానీ దాన్ని ఎలా వాడుకుంటున్నామో ఆలోచించాలని చెప్పారు. రాజకీయ కారణాలతో ప్రజలను, మహిళలను, ఇతరులను తక్కువ చేసి మాట్లాడవద్దని విజ్ఞప్తి చేశారు. ఇటీవల తమిళనాడులో అసభ్యత, ద్వేషం నదిలా ప్రవహిస్తున్నాయని పేర్కొన్నారు. మహిళలపై అపవాదు, ద్వంద్వార్థ, త్రివిధార్థ మాటలు పలికేవారిని ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. ఇంట్లో తల్లులు, సోదరీమణులు ఉన్నారని గుర్తుంచుకుని మాట్లాడాలని కోరారు. మహిళలపై అసభ్య, అవమానకర వ్యాఖ్యలు చేసినవారిపై చట్టం తన మార్గంలో సాగుతుందని హెచ్చరించారు. నటుడిగా ఉన్నప్పుడు, ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తనను ఈ స్థాయికి తీసుకువచ్చింది ప్రజలేనని, ఇంట్లోని మహిళలు కీలక పాత్ర పోషించారని విజయ్ చెప్పారు. కఠిన రాజకీయ విమర్శ ఉండవచ్చు, కానీ మహిళలపై అపవాదు మాటలు ఉండకూడదని మళ్లీ నొక్కి చెప్పారు. ఆగస్టులో కావేరి నిరసన సభలో నటి త్రిషపై విపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ చేసినట్లు ఆరోపణలున్న ద్వంద్వార్థ వ్యాఖ్యల వివాదం నేపథ్యంలో విజయ్ పై వ్యాఖ్యలు చేశారు. ఉదయనిధి పేరు చెప్పకపోయినా, ఆ సంఘటన నేపథ్యంలోనే ముఖ్యమంత్రి మాట్లాడారు. ఆ వీడియోను కత్తిరించి తప్పుగా చూపించారని డిఎంకే పార్టీ ఆరోపించింది. త్రిష పేరును ఉదయనిధి ప్రస్తావించలేదని పార్టీ వాదించింది. తంజావూరులో జరిగిన సభలో మద్దతుదారులు నటి పేరు నినాదాలు చేసిన తర్వాత ఉదయనిధి సూచనప్రాయంగా మాట్లాడారని ఆరోపణలు వచ్చాయి. ఆ కేసులో ఆయనను అదుపులోకి తీసుకుని తర్వాత జామీనుపై విడుదల చేశారు. కొన్ని నివేదికల ప్రకారం విజయ్ 1989లో శాసనసభలో మాజీ ముఖ్యమంత్రి జయలలిత ఎదుర్కొన్న అవమానాన్ని కూడా ప్రస్తావించారు. మహిళలపై అసభ్య మాటలు, అపవాదు, ద్వంద్వార్థ పదాలు తప్పని ఆయన అన్నారు. యాభై ఏళ్లు ఓటు వేసిన ప్రజలే ఇప్పుడు ఓటు వేయకపోతే వారికి మంచి మరణం కూడా ఉండదని కొందరు మాట్లాడుతున్నారని విమర్శించారు. టీవీకే అధినేత విజయ్ ఈ ఏడాది తొలిసారి ముఖ్యమంత్రి అయ్యారు. మహిళలు, పిల్లల రక్షణ తన ప్రభుత్వ ప్రాధాన్యమని స్పష్టం చేశారు. ప్రజలు ప్రతి మాటను గమనిస్తున్నారని, మహిళలను అవమానిస్తే చట్టం చర్య తీసుకుంటుందని హెచ్చరించారు.

## తెలంగాణకు చీకటిరోజు

(మొదటి తరువాయి)

అనుచిత భాషతో దూషించడం క్షమించరాని నేరమని అన్నారు. ఇది దళితులకు జరిగిన అవమానం కాదనీ, అందరికీ జరిగిన అవమానమని వివరించారు. తెలంగాణ వస్తే దళితుడిని సీఎం చేస్తాననీ, దళితులకు మూడెకరాల భూమి ఇస్తాననీ, దళితబంధు ఇస్తానని కేసీఆర్ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. దళిత ఉప ముఖ్యమంత్రిని బర్తరఫ్ చేశారని అన్నారు. నేరెళ్లలో ఇసుక లారీలను అడ్డుకున్న దళితులను చంపారని చెప్పారు. దళితుడు సీఎల్పీ నాయకుడైతే పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించి ప్రతిపక్ష హోదా నుంచి తొలగించారని వివరించారు. బీఆర్ఎస్‌ది దళిత వ్యతిరేక ఆలోచన అని విమర్శించారు. స్పీకర్ తల్లిని అవమానించేలా మాట్లాడటాన్ని ముక్తకంఠంతో ఖండించాలని అన్నారు. అసహ్యకరమైన, జుగుప్సాకరమైన భాషను వాడారని చెప్పారు. ప్రజాప్రతినిధులు వాడే భాషపై చర్చించాలన్నారు. రాజకీయాలకతీతంగా స్పందించాలని కోరారు. ఇలాంటి దుర్మార్గపు పోకడలను నియంత్రించాలని చెప్పారు. ప్రభుత్వం సంయమనం పాటిస్తే దాన్ని చాతకానితనంగా అనుకుంటున్నారని అన్నారు. అదిరించి బెదిరించి వ్యవస్థలను లొంగదీసుకోవాలని అనుకుంటూ చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ ఘటనపై కేసీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తాతా మధుతో రాజీనామా చేయించాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆ సభ్యుడిని డిస్మిస్ చేయాలన్నారు. శాసనమండలి చైర్మెన్ ఆసభ్యుడిని బర్తరఫ్ చేయాలని కోరారు.

?తాతా మధు వెనుక కేసీఆర్ : అడ్లూరి

తాతా మధు వ్యాఖ్యల వెనుక కేసీఆర్ ఉన్నారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. తాతా మధుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనీ, సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

?ప్రజాస్వామ్యానికి తీరని మచ్చ : మహేశ్వర్‌రెడ్డి

స్పీకర్‌పై మాట్లాడిన వ్యాఖ్యలను బీజేపీఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఖండించారు. ఈ ఘటనకు బాధ్యత వహించి కేసీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి తీరని మచ్చ అని అన్నారు. ఆ సభ్యుడిని బర్తరఫ్ చేయాలని కోరారు.

?ఎంఐఎం ఖండన

స్పీకర్‌పై తాతా మధు చేసిన వ్యాఖ్యలను ఎంఐఎం సభ్యులు అహ్మద్‌బిన్ అబ్దుల్లా బలాలా ఖండించారు.

?కేసీఆర్‌కు దళితులపై ప్రేమలేదు : కడియం

బీఆర్ఎస్‌కు, కేసీఆర్‌కు దళితులకు నిజంగా ప్రేమలేదని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రాజ్యాంగ పరంగా వచ్చే రిజర్వేషన్లను అమలు చేయాలి కాబట్టే దళితులు, గిరిజనులకు గౌరవం ఇస్తున్నారని చెప్పారు.

## పాకిస్థాన్ క్రికెట్‌లో మళ్లీ ఫిక్సింగ్ కలకలం..

లండన్

పదహారేండ్ల క్రితం పాకిస్థాన్ క్రికెట్‌ను కుదిపేసిన 'ఫిక్సింగ్' కలకలం మరోసారి ఆ జట్టు మెడకు చుట్టుకుందా? ఇంగ్లండ్‌తో లార్డ్స్‌లో రెండో టెస్టులో బాబర్‌సేన దారుణ ఓటమి అనంతరం జరుగుతున్న పరిణామాలూ ఆ దిశగానే సాగుతున్నాయి. మ్యాచ్ ముగిశాక ఉన్నట్టుండి కోచింగ్ సిబ్బందిపై వేటు, ఏడుగురు ఆటగాళ్లను వెనక్కి పిలిపించడం, సెలక్షన్ ప్యానెల్ నుంచి మిస్బా ఉల్ హక్ తప్పుకోవడానికి తోడు తాజాగా 'మ్యాచ్ ఫిక్సింగ్' కోణంలోనూ వార్తలు వెలువడుతున్నాయి. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) సైతం ఇద్దరు ఆటగాళ్ల ఫోన్లను తమ స్వాధీనంలోకి తీసుకోవడమే గాక అంతర్గత దర్యాప్తునకు ఆదేశించడం ఈ అనుమానాలకు బలాన్ని చేకూరుస్తున్నది. పీసీబీలో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్న మాజీ క్రికెటర్ అకిబ్ జావేద్ స్పందిస్తూ.. 'ఇమామ్ గాయం అనుమానాలకు తావిస్తున్నది. ఈ విషయంపై కఠినంగా వ్యవహరించాల్సి ఉంది. దీనిపై సమగ్ర విచారణ జరగాలి' అని చెప్పాడు. 2010లో ఇదే లార్డ్స్ టెస్టులో నాటి సారథి సల్మాన్ భట్, బౌలర్లు మహ్మద్ ఆసిఫ్, మహ్మద్ ఆమిర్ ఫిక్సింగ్‌కు పాల్పడి కెరీర్‌లను నాశనం చేసుకున్న విషయం విదితమే.

## నేపాల్ మరణాలు 1,355

- దాదాపు 5 వేల మంది ఆచూకీ గల్లంతు
- 13,396 మందిని రక్షించిన సహాయక బృందాలు
- మృతదేహాల గుర్తింపులో తీవ్ర ఇబ్బందులు
- డీఎన్‌ఏ నమూనాలతో మృతుల గుర్తింపు
- వెయ్యికిపైగా అనామక మృతదేహాలకు అంత్యక్రియలు
- సొరంగాల్లో చిక్కుకున్న వారి కోసం గాలింపు
- భారత్, చైనా నిపుణుల సహాయక చర్యలు
- చైనా, టిబెట్‌లోనూ భారీ ప్రాణనష్టం



ఖాట్మండ్

నేపాల్ వరదల్లో మృతుల సంఖ్య 1,355కి చేరగా, సుమారు 5,000 మంది ఇంకా తప్పిపోయారు, సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. నేపాల్‌లో ఆగస్టు 26న నేపాల్, టిబెట్ సరిహద్దు సమీపంలో మంచు, రాతి హిమపాతం వల్ల ప్రారంభమైన ఆకస్మిక వరదల్లో సోమవారానికి మరణాల సంఖ్య 1,355కి పెరిగింది. జాతీయ విపత్తు ప్రమాద తగ్గించు, నిర్వహణ ప్రాధికార సంస్థ ప్రకారం 4,996 మంది ఆచూకీ తెలియడంలేదు. వీరిలో కనీసం 589 మంది విదేశీయులు ఉన్నారు. ఇప్పటివరకు 13,396 మందిని రక్షించారు. చిత్వన్ జిల్లాలో 363 మృతదేహాలు, నావల్పరాసి తూర్పులో 222, నావల్పరాసి పశ్చిమంలో 221, నువాకోట్‌లో 197, రసువాలో 169, గోర్ఖాలో 75, ధాడింగ్‌లో 70, తనహూంలో 38 మృతదేహాలను వెలికితీశారు. మృతదేహాలను గుర్తించడం పెద్ద సవాలుగా మారింది. సోమవారం నాటికి 98 మృతదేహాలను మాత్రమే గుర్తించి కుటుంబాలకు అప్పగించారు. చాలా మృతదేహాలు ప్రవాహంలో కొట్టుకుపోయి దెబ్బతిని, కుళ్లిపోయి లేదా భాగాలుగా మాత్రమే లభించాయి. తప్పిపోయిన వారి బంధువుల నుంచి డీఎన్‌ఏ నమూనాలు సేకరిస్తున్నారు. వెయ్యికి పైగా గుర్తు తెలియని మృతదేహాలను డీఎన్‌ఏ నమూనాలు తీసిన తర్వాత ఖననం చేశారు. జలవిద్యుత్ ప్రాజెక్టుల సొరంగాల్లో ఇంకా చిక్కుకున్న వారి కోసం భారత్, చైనా నిపుణులు సహాయం చేస్తున్నారు. చైనా వైపు కనీసం 43 మంది మరణించగా, టిబెట్‌లో 500 మందికి పైగా తప్పిపోయారు.

## ఎమ్మెల్యేలను అడ్డుకోవద్దు

- పోలీసులకు తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు
- నిబంధనల ఉల్లంఘనపై స్పీకర్ చర్యలు తీసుకుంటారని స్పష్టీకరణ
- మహిళా ఎమ్మెల్యేలపై దాడి ఘటనపై విచారణ
- బాధ్యులపై చర్యలు తీసుకుని నివేదిక ఇవ్వాలని డీజీపీకి సూచన

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ శాసనసభకు వెళ్లే ఎమ్మెల్యేలను అడ్డుకోవద్దని రాష్ట్ర పోలీసులను హైకోర్టు సోమవారం ఆదేశించింది. శాసనసభ్యులు ఏవైనా నిబంధనలు ఉల్లంఘిస్తే ఆ వ్యవహారాన్ని స్పీకర్ చూసుకుంటారని, పోలీసులు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని న్యాయస్థానం స్పష్టం చేసింది. అసెంబ్లీ సమీపంలో సోమవారం ఉదయం చోటుచేసుకున్న పరిణామాలను పరిగణనలోకి తీసుకున్న ఉన్నత న్యాయస్థానం, ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉదంతంపై రాష్ట్ర హోం శాఖకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. విచారణలో భాగంగా, మహిళా ఎమ్మెల్యేలపై దాడికి పాల్పడ్డారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసు అధికారులను గుర్తించాలని ఆదేశించింది. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర నివేదికను సమర్పించాలని డీజీపీని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. ఉదయం అసెంబ్లీ వద్ద జరిగిన పరిణామాల నేపథ్యంలో హైకోర్టు ఆదేశాలు అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# రోస్టర్ విధానంలో మాలలకు అన్యాయం

**2 శాతం అదనపు రిజర్వేషన్ కల్పించాలి: మాల మహానాడు**



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) సెప్టెంబర్ 7**
సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మాదిగ వారికి రిజర్వేషన్ పాలు ఎక్కువగా అందుతున్నాయని మాలవారికి తీరని అన్యాయం జరుగుతుందని ముఖ్యమంత్రి చెప్పిన పట్టించుకోవడంలేదని ఆయన తన ఆవేదన వ్యక్తం చేశారు ఈ అసెంబ్లీ సమావేశాల్లో మాల కులాల వారికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు మన్నె శ్రీధర్ మాట్లాడుతూ రోస్టర్ విధానము జరిగే మోసాలను తక్షణమే ముఖ్యమంత్రి అరికట్టాలని కోరారు పలుమార్లు సంఘాల వారు విజ్ఞప్తి చేసిన కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టించుకోవడం లేదని ఆయన తన ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ ఉద్యోగాల్లో మాల వారి కంటే మాదిగ కులం వారికి న్యాయం ఎప్పుడు జరుగుతుందని ఆయన చెప్పారు మాల వారి గురించి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన తన ఆవేదన వ్యక్తం చేశారు మాల మహానాడు రాష్ట్ర నేత నాని మాట్లాడుతూ మాల కు రిజర్వేషన్లు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు నిరుద్యోగ సమస్య పేరకపోయిందని తమ కులం వారికి న్యాయం జరగడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఈ సమావేశంలో రాజేష్ రాజ్ కుమార్ విజయ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు ఈ అసెంబ్లీ సమావేశంలో న్యాయం చేయాలని పలువురు నినాదాలు చేశారు

# తీజ్ పండుగకు మూడు రోజుల సెలవు ప్రకటించాలి

**- సేవాలాల్ బంజారా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కోర్ర మోతిలాల్ నాయక్ డిమాండ్ చేశారు**




**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) సెప్టెంబర్ 7.**
సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బంజారా ఎమ్మెల్యేలు రిజర్వేషన్ పై గెలిచి తీస్ పండగను మర్చిపోయారని మా మూలం నుంచి వచ్చిన తీజ్ పండగ మా పూర్వీకులు ప్రకృతిని ఆరాధించి తొమ్మిది రోజులు పెళ్లి కానీ ఆడపిల్లలు ఉపవాస దీక్షలతో జరుపుకుంటామని అందులో భాగంగా సేవాలాల్ మహారాజ్ బోగ్ పూజ ఉంటుందని బంజారా ఏడుగు దేవతలు సితాల పూజతో మీరమ్మ యాడికి మైసమ్మ పూజతో వాటితోపాటు శివ పార్వతి పూజ జరుపుకుంటామని తొమ్మిది రోజులు తొమ్మిది రకాల పూజలు చేసి మా బంజారా సంస్కృతి సంప్రదాయాల పాటలు ఉంటాయని కాబట్టి ఈ పండుగ జరుపుకునే మేము లంబాడీలను మా ఆత్మగౌరాన్ని బంజారా సంస్కృతిని సంప్రదాయాలను వేషధారణతో పాటు పాటలు ఉంటాయని ఈ పండగను జరుపుకునే మేము బతకం పండుగ బోనాల పండుగ మాదిరిగా మూడు రోజులు సెలవు ఇవ్వాలని ఆయన కోరారు వెయ్యి మందితో అసెంబ్లీ ముట్టడిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు అదేవిధంగా శ్రీ బాల బ్రహ్మచారి బంజారా కల్కి భగవాన్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బంజారా బంజారాల తీజ్ పండుగ శ్రావణమాసంలో జరుపుకుంటామని మా సంస్కృతి సంప్రదాయానికి ముడిపడి ఉన్న పండుగను గుర్తించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సేవాలాల్ బంజారా సేవ నాయకులు జాతీయ ప్రధాన కార్యదర్శి గణేష్ నాయక్ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు సక్రిబాయ్ స్వప్న రాథోడ్ బాయి విద్యార్థి నాయకుడు రాజేష్ నాయక్ అభిషేక్ రాథోడ్ గ్రేట్ హైదరాబాద్ అధ్యక్షులు రామ్ లాల్ నాయక్ తెలంగాణ ఉద్యమ కళాకారుల సింగర్ మౌనిక బాయ్ నాయకులు రాందాస్ నాయక్ శ్రీనివాస్ చవన్ నరేందర్ నాయక్ సాయికుమార్ రాథోడ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు

# 'ఇరుముడి' చిత్రంలో అయ్యప్ప భక్తుల మనోభావాలను దెబ్బతీశారు

**అభ్యంతరకర సన్నివేశాలను తొలగించాలి: అయ్యప్ప భక్తులు**




**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) సెప్టెంబర్ 7. :**
ఇటీవల విడుదలైన ఇరుముడి సినిమాలో అయ్యప్ప స్వామి భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్న అంశాలపై మా అభిప్రాయాలు, అభ్యంతరాలను వెల్లడించేందుకు ప్రెస్ మీట్ నిర్వహిస్తున్నా మని చెప్పారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్, హైదరాబాద్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు ఈ ప్రెస్ మీట్‌కు పాల్గొన్నారు ఈ సందర్భంగా డాక్టర్ కొండా దేవయ్య పటేల్, అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి. మాట్లాడుతూ ఇరుముడి చిత్రంలో ఫైటింగ్ సన్నివేశాలు కుటుంబ కథ స్వామి వారి భక్తుల గురించి ఎక్కడ ప్రస్తావించలేదని, తాగుబోతుల గురించి ఎక్కువ ప్రచారం చేశారని ఇది మంచి సంప్రదాయం కాదని ఆయన అన్నారు

# రైస్ మిల్లర్ల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి





**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) సెప్టెంబర్ 7.**
సోమవారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో కేంద్ర ప్రభుత్వం నుంచి ఉడికించిన బియ్యం లక్ష్యం కేటాయించని పక్షంలో అలాగే ఎఫ్సిఐ గోదాములో నిల్వ స్థలం కొరత ఉన్న నేపథ్యంలో రవికి మిగులుగా ఉన్న ధాన్యాన్ని విక్రయించాలని, రవి 2025 26 ముడి బియ్యం డెలివరీ కోసం కేంద్ర ప్రభుత్వం అదనంగా కేటాయించిన 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం లక్ష్యాన్ని మిల్లింగ్ చేసి ముడి బియ్యం గా డీల్వర్ చేయడం సాధ్యం కాదు కాబట్టి ఈ ధాన్యాన్ని ఉడికించి బియ్యంగా మార్చి డెలివరీ చేయడానికి అనుమతించాలని ఆయన కోరారు ఉన్న ధాన్యాన్ని విక్రయించాలని, ఉడికించిన బియ్యం గా మార్చి డెలివరీ చేయడానికి అనుమతించాలని ధాన్యాన్ని విలం చేయాలని గత పది సంవత్సరాలలో మిల్లర్ కేటాయించిన మొత్తం 9.70 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యంలో డిఫాల్ట్ అయిన పరిణామం రెండు శాతం కంటే తక్కువ ఉందని ఆయన చెప్పారు వాటా కారణంగా మొత్తం రైస్ బిల్డింగ్ పర్సన్ అనే బాధ్యురాలుగా బాధ్యురాలిస్తు చూపడం మంచిది కాదని దాన్ని మిల్లింగ్ ద్వారా లభించే ఔటర్న్ రేషియో నిర్ధారించేందుకు మైసూర్ నిర్వహించిన బిల్డింగ్ పరీక్షల నివేదికలను విడుదల చేసి రాబోయే పంట సీజన్ నుంచి వాటి ఆధారంగా ఓ టి ఆర్ ను అమలు చేయాలని ఆయన కోరారు రైస్ మిల్లు ఏర్పడే 18 శాతం 20% వరకు వాస్తవిక ధాన్యం నష్టాలను ప్రభుత్వం అంగీకరించాలని ఆయన కోరారు కోత సమయంలో కురిసే అకాల వర్షాల వల్ల నష్టం తేమ తగ్గడం వల్ల బరువు తగ్గడం సహజంగా ధాన్యం నాణ్యత క్షమించడం ఈ నష్టాన్ని భౌతికంగా తనిఖీల సమయంలో తప్పనిసరిగా నమోదు చేసి పరిగణలోనికి తీసుకోవాలని ఆయన కోరారు 2014 నుంచి 20 25 వరకు పెండింగ్లో ఉన్న పంటలకు ఈ విధానాన్ని వర్తింపజేసి గోధుమల్లో స్థల కొరత విధాన నిర్ణయాల్లో ఆలస్యం కారణంగా ఏర్పడే డిపార్టులను నివారించాలని ఆయన కోరారు ప్రస్తుతం మిల్లర్ల వద్ద సుమారు 75 లక్షల మెట్రిక్ టన్నుల సిఎంఆర్ ధాన్యం బకాయిలుగా భారీగా పెండింగ్లో ఉన్నాయని ఈ నేపథ్యంలో గత పంట సంవత్సరాలకు సంబంధించిన అన్ని సీఎంఆర్ డెలివరీలు పూర్తయ్య వరకు మిల్లు మిల్లులకు కొత్త ధాన్యాన్ని కేటాయించకూడదని మేము ప్రతిపాదిస్తున్నామని ఆయన తెలియజేశారు రాష్ట్రంలో అత్యధికంగా 150 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరగడానికి పరిశ్రమ పరిశ్రమ ప్రభుత్వానికి పూర్తి సహకారం అందించిందని ఆయన చెప్పారు రైస్ మిల్లింగ్ పరసము ఎదుర్కొంటున్న న్యాయమైన వాస్తవిక సమస్యలకు సహకారం అందించాలని ఆయన కోరారు రైస్ మిల్లర్ల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశాలపై సమగ్ర చర్చించి తగిన నిర్ణయాలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కోరిందని ఆయన తెలియజేశారు

# సాంప్రదాయ పంటలకు స్వస్తి.. లాభాల బాటలో కొత్త పంటలు!

**-రైతులు వినూత్న పంటల వైపు అడుగులు వేయాలి: మండల వ్యవసాయ అధికారి ఎస్. పద్మజ**

**మునుగోడు:, సెప్టెంబర్ -7:(వార్త సంధ్య )**
మునుగోడు మండలంలోని కిష్టాపురం గ్రామంలో ఈరోజు ఆత్మ ప్రదర్శన క్షేత్రం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఇన్నోవేటివ్ క్రాప్ కింద జూట్ పంట సాగు చేస్తున్న రైతు పొలంలో డెమో నిర్వహించి, రైతుకు అవసరమైన ఇన్‌పుట్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా మునుగోడు మండల వ్యవసాయ అధికారి ఎస్. పద్మజ మాట్లాడుతూ.. ప్రస్తుత వ్యవసాయ పరిస్థితుల్లో రైతులు కేవలం సంప్రదాయ పంటలపైనే ఆధారపడకుండా, మారుతున్న మార్కెట్ అవసరాలు, పంటకు వచ్చే ఆదాయం, సాగు ఖర్చులు, నీటి లభ్యతను దృష్టిలో పెట్టుకుని లాభదాయకమైన వినూత్న పంటల వైపు దృష్టి సారించాలని సూచించారు. కొత్త పంటలను




సాగు చేయడం ద్వారా రైతులకు ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలు అందుబాటులోకి వస్తాయని, సరైన పంట ఎంపికతో సాగు ఖర్చులను తగ్గించుకుని మెరుగైన ఆదాయాన్ని పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులు కొత్త పంటల సాగుపై అవగాహన పెంచుకోవాలని, వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు తీసుకుని శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టాలని సూచించారు. ఇన్నోవేటివ్ క్రాప్‌లో భాగంగా జూట్ పంటను డెమోగా సాగు చేస్తున్న రైతు పొలాన్ని పరిశీలించి, పంట సాగు విధానం, అవసరమైన యాజమాన్య పద్ధతులు, పంట సంరక్షణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు కొత్త పంటలపై ప్రయోగాత్మకంగా ముందుకు వచ్చి, వాటి ద్వారా వచ్చే ఫలితాలను పరిశీలించి తమ వ్యవసాయంలో అనుసరించాలని అధికారులు సూచించారు. వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా రైతులు కూడా మారాలని, "పంట మారితేనే రైతు ఆదాయం మారుతుంది" అనే ఆలోచనతో లాభదాయకమైన పంటలను ఎంచుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలివెల ఏఈఓ నిఖిల్ కుమార్, కొరటికల్ ఏఈఓ ఎటిఎం వెంకటేష్, పాటు రైతులు నందిపాటి లక్ష్మయ్య, ఏనుగుల రమేష్, ఏనుగుల రాజు, మహేశ్వరం శంకరయ్య, నందిపాటి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలు.. 420 హామీలు ఎక్కడ

**కాంగ్రెస్ హామీల మోసంపై బీఆర్ఎస్ సమరభేరి.. వెంటనే హామీలు అమలు చేయాలి: మందుల సత్యం**



**మునుగోడు:, సెప్టెంబర్ -7:(వార్త సంధ్య )**
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు మూడు సంవత్సరాలు పూర్తికావస్తున్నా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలలో అనేక హామీలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఆరోపిస్తూ మునుగోడు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మునుగోడు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మందుల సత్యం ఆధ్వర్యంలో సోమవారం మునుగోడు మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని, తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మునుగోడు ఎంపీడీవోకు వినతి పత్రం సమర్పించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను ఆకట్టుకుని ఓట్లు సాధించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు హామీల అమలుపై మాట దాటవేస్తోందని మండిపడ్డారు. రైతులు, మహిళలు, యువత, నిరుద్యోగులు, పేదలు, వృద్ధులు, విద్యార్థులు ఇలా అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు కేవలం ప్రచారానికి పరిమితం కాకుండా, వాటికి అవసరమైన నిధులు కేటాయించి ప్రతి హామీని కాలపరిమితిలో అమలు చేయాలని కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైతే బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతుందని నాయకులు హెచ్చరించారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం, హామీల అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడమే బీఆర్ఎస్ పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మందుల సత్యం, ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీష్ కుమార్, గూడపూర్ సర్పంచ్, నన్నూరు భూపతి రెడ్డి, సోలిపురం సర్పంచ్ నకరికంటి మురళి, జంగిలి సాంబయ్య, ఈద శరత్ బాబు, ఎడవల్లి సురేష్ మదనబోయిన పరమేష్, , పూల వెంకన్న, నల్గొండ అంజి, అయితగోని విజయ్ కుమార్, ఓరంగంటి శంకర్ ,నందిపాటి వెంకన్న, నకిరే కంటి సైదులు, , బోయపర్తి సురేందర్, బోయపర్తి సైదులు, , సాగర్ రెడ్డి, కట్కూరి శీను, అయితరాజు శ్రీశైలం, హరిబాబు, కాశీం, దోటి కర్ణాకర్, పందుల సురేష్, బండారు శ్రీనివాస్, మారగోని సైదులు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమ నిరసనను వ్యక్తం చేశారు.

## సంపాదకీయం

# అ'ధర' కొడుతున్నాయి..!



"ఏం కొనేటట్టు లేదు.. ఏం తినేటట్టు లేదు.. నాగులో నాగన్న.. ధరలెట్లా పెరగబట్టే నాగులో నాగన్న" అన్న పాటే నేడు ప్రతి సామాన్యుడి నోట వినిపించాల్సిన పరిస్థితి. మార్కెట్‌కు వెళ్తే సంచి నిండా సరుకులు రావడం లేదు.. కానీ జేబులోని డబ్బు మాత్రం ఖాళీ అవుతోంది. ఒకవైపు ఆదాయం పెరగడం లేదు.. మరోవైపు నిత్యావసరాల ధరలకు అడ్డూ అదుపూ లేకుండా పోతోంది. ఉల్లి, చక్కెర, నూనె, పప్పులు, కూరగాయలు, పాలు, బియ్యం.. ఇలా ఒక్కో సరుకు ధర పైపైకి ఎగబాకుతోంది. మొన్నటివరకు రూ.వందకు ఆరేడు కిలోలు వచ్చిన ఉల్లి.. ఇప్పుడు కిలో రూ.60కి చేరి కన్నీళ్లు పెట్టిస్తోంది. రూ.40 ఉన్న చక్కెర రూ.70కు ఎగబాకి నోరు మరింత చేదెక్కిస్తోంది. వంటనూనె ధర పొయ్యి వెలిగించకముందే ఇంట్లో మంట రాజేస్తోంది. ఏం కొందామన్నా ధరే అడ్డుగా.. ఏం వండుకుందా మన్నా ఖర్చే భారమవ్వడం పాలనా వైఫల్యాన్ని ఎత్తిచూపుతోంది. ధరల నియంత్రణపై చిత్తశుద్ధిని ప్రశ్నిస్తోంది.

ధరలు పెరగడానికి వాతావరణ పరిస్థి తులు, వర్షాభావం లేదా అధిక వర్షాలు, పంటల దిగుబడుల్లో హెచ్చుతగ్గులు, సరఫరా లోపాలు, రవాణా వ్యయం వంటి కారణాలు న్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో మార్పులు, దిగుమతులపై ఆధారపడటం వంటివి వంట నూనెల ధరలను ప్రభావితం చేస్తున్నాయి. ఇవన్నీ కొంతవరకు అర్థం చేసుకోదగినవే. కానీ ప్రతిసారీ ప్రకృతినో.. మార్కెట్‌నో సాకుగా చూపించి ప్రభుత్వాలు తమ బాధ్యత నుంచి తప్పించుకోలేవు. తగినంత నిల్వ సదుపాయాలు లేకపోవడం, సరఫరా వ్యవస్థలో లోపాలు, దళారుల జోక్యం, అక్రమ నిల్వలు, కృత్రిమ కొరత వంటి వాటిని అరికట్టడంలో ప్రభుత్వాల వైఫల్యం కూడా ధరల పెరుగుదలకు కారణమే. బఫర్ నిల్వలు, ధరల నియంత్రణ వ్యవస్థలు ఉన్నప్పటికీ అవసరమైన సమయంలో మార్కెట్‌ను అదుపు చేయలేకపోతే అది పాలనావైఫల్యమే తప్ప వేరేకాదు. ఇందులో ఇంధన ధరల ప్రభావాన్ని కూడా విస్మరించలేం. పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగిన కొద్దీ రవాణా వ్యయం పెరిగి ఆ భారం కూరగాయలు, పప్పులు, ధాన్యాలు, నూనెల రూపంలో వినియోగదారుడిపైనే పడుతోంది. ఇంధన ధరలను అదుపు చేయకుండా నిత్యావసరాల ధరలను శాశ్వతంగా నియంత్రించడం కష్టం. ప్రజలపై భారాన్ని తగ్గించాల్సిన ప్రభుత్వాలు ఇంధనంపై పన్నుల ద్వారా ఆదాయం పెంచుకోవడానికే ప్రాధాన్యం ఇస్తే సామాన్యుడి కష్టం మరింత పెరుగుతుంది. అలాగే ధరలు పెరిగితే రైతు లాభపడుతున్నాడన్నదీ వాస్తవం కాదు. రైతు పండించిన ఉల్లికి గిట్టుబాటు ధర దక్కని సమయంలో అదే ఉల్లి పట్టణ మార్కెట్‌లో కిలో రూ.60-70కు అమ్ముడవుతోంది. రైతు తక్కువకు అమ్ముతున్నాడు.. వినియోగదారుడు ఎక్కువకు కొంటున్నాడు. మరి ఈ మధ్యలో పెరుగుతున్న ధరలో అసలు లాభం ఎవరికి? పంటను తక్కువ ధరకు కొనుగోలు చేసి నిల్వ చేసి, కొరత ఏర్పడినప్పుడు అధిక ధరకు అమ్మే మధ్యవర్తుల వ్యవస్థ బలపడుతోంది. ఫలితంగా రైతుకూ నష్టం.. వినియోగదారుడికీ నష్టం.. దళారులు, నిల్వదారులకే లాభం. ఈ వ్యవస్థను అరికట్టాల్సిన ప్రభుత్వాలు చేష్టలూడిగి చూడటమే ప్రజలపై ఈ ప్రభావం.

వంటనూనెల విషయంలోనూ దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి దేశీయంగా నూనెగింజల ఉత్పత్తిని పెంచాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదు. రైతులకు ప్రోత్సాహక ధర కల్పించాల్సి ఉన్నా దృష్టి సారించడం లేదు. నిల్వ, ప్రాసెసింగ్, సరఫరా వ్యవస్థలను బలోపేతం చేయకపోవడం సమస్యను మరింత జటిలం చేస్తోంది. నూనె, గ్యాస్ ధర పెరిగితే దాని ప్రభావం ఇంటి వంటకే పరిమితం కాదు, హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, చిరుతిళ్ల ధరల రూపంలోనూ ప్రజలపై పడుతుంది. దీన్ని ఎలా పరిష్కరిం చాలన్న ఆలోచన ప్రభుత్వాల దగ్గర ఉందా?లేదా? ఉంటే ఎందుకు అమలు చేయడం లేదు. ఒక్కో సరుకుపై ఇరవై నుంచి ముప్పై శాతం ధరల ప్రభావం పడితే అది చిన్న సమస్యనా? దాన్ని పాలకులు ఎందుకు పట్టించుకోవడం లేదు. ధరల నియంత్రణకు తక్షణ చర్యలే కాదు, దీర్ఘకాలిక విధానాలు అమలు చేయాలి. అక్రమ నిల్వలు, కృత్రిమ కొరత, అధిక ధరలను అరికట్టాలి. బఫర్ నిల్వలను అవసరమైనప్పుడు మార్కెట్‌లోకి విడుదల చేయాలి. రైతు బజార్లు, ప్రభుత్వ విక్రయ కేంద్రాలను బలోపేతం చేసి రైతు నుంచి వినియోగదారుడికి నేరుగా సరుకు చేరేలా చూడాలి. రైతు ఉత్పత్తిదారుల సంఘాలను బలోపేతం చేయాలి. ఉల్లి, చెరకు, నూనెగింజల వంటి పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తరించాలి. ఇవేవీ చేయకుండా ధరలను నియంత్రిస్తామంటే ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. ఎందుకంటే అభివృద్ధి గణాంకాలు ఎన్ని చెప్పినా.. సామాన్యుడి పళ్లెంలో పదార్థాలు తగ్గి, జేబులో ఖర్చులు పెరుగుతున్నంతకాలం ఆ అభివృద్ధికి అర్థం లేదు. వంటింటి మంట తగ్గించి.. రైతుకు గిట్టుబాటు, వినియోగదారుడికి ఉపశమనం కల్పించడమే ప్రభుత్వాలకు అసలైన పరీక్ష. ఆ పరీక్షలో పాలకులు ఎప్పుడు నెగ్గుతారన్నదే ఇప్పుడు అసలు ప్రశ్న.

# హిందువుల ఐక్యతే వీహెచ్‌పీ లక్ష్యం



హిందూ సమాజాన్ని సంఘటితం చేసి, సనాతన ధర్మ పరిరక్షణకు కృషి చేయాలనే మహత్తర సంకల్పంతో విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ) ఆవిర్భవించింది. శ్రీకృష్ణ జన్మాష్టమి పవిత్ర పర్వదినంతో ముడిపడి ఉన్న విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావ దినోత్సవం ప్రతి హిందువులోనూ ధర్మవేదికత్వాన్ని మేల్కొలిపే సందర్భం. ధర్మం కోసం నిలబడటం, సమాజాన్ని సంఘటితం చేయడం, బలహీనులకు అండగా నిలవడం, సత్యాన్ని కాపాడటం ప్రతి హిందువు బాధ్యత అనే సత్యాన్ని ఈ ఆవిర్భావ దినోత్సవం మనకు గుర్తుచేస్తోంది. 1964లో ముంబైలో సాధుసంతులు, ధార్మిక పెద్దలు, సామాజిక నాయకులు కలిసి విశ్వహిందూ పరిషత్‌కు పునాదివేశారు. భిన్నమైన మాతాలు, పీఠాలు, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక సంస్థలు, సాధుసంతులను ఒకే వేదికపైకి తీసుకురావడం వెనుక ఉన్న ఆలోచన అత్యంత విశాలమైనది. దేశంలోని హిందువులందరినీ ఒకే సంప్రదాయంలోకి తీసుకురావడం కాదు.. భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుతూ 'మనమంతా హిందూ సమాజానికి చెందినవారం' అనే ఆత్మీయ భావనను బలపరచడం విశ్వహిందూ పరిషత్ ప్రధాన లక్ష్యం. సాధుసంతుల మార్గదర్శకత్వం, సమాజంలోని వివిధ వర్గాల సహకారం, కార్యకర్తల అంకితభావంతో వీహెచ్‌పీ తన ప్రస్థానాన్ని నిర్విరామంగా కొనసాగిస్తోంది. హిందూ సమాజ చైతన్య ప్రస్థానంలో అయోధ్య శ్రీరామ జన్మభూమి ఉద్యమం ముఖ్యమైన ఘట్టం. శ్రీరామ జన్మభూమిలో భవ్యమైన శ్రీరాము మందిరం నిర్మించాలనే ఆకాంక్షను దేశవ్యాప్తంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విశ్వహిందూ పరిషత్ ప్రముఖపాత్ర పోషించింది. దీర్ఘకాలిక న్యాయ, సామాజిక, ప్రజా ప్రక్రియల అనంతరం అయోధ్యలో శ్రీరామ మందిర నిర్మాణం సాకారం కావడం కోట్లాది హిందువుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచింది.

విశ్వహిందూ పరిషత్ దశాబ్దాలుగా సేవ, సంస్కారం, సమరసత, ధర్మజాగరణ, గోరక్షణ, దేవాలయ పరిరక్షణ, సామాజిక చైతన్యం వంటి అనేక రంగాల్లో పనిచేస్తోంది. సమాజంలో అవసరమైన వర్గాలకు విద్య, వైద్యం, సేవా కార్యక్రమాలు అందించడం, గిరిజన మూలమూల ప్రాంతాల్లో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడం వీహెచ్‌పీ ప్రధాన బాధ్యత. విపత్తుల సమయాల్లో బాధితులకు సహాయం చేయడం వంటి కార్యక్రమాల ద్వారా పరిషత్ సేవా భావాన్ని ముందుకు తీసుకెళ్తోంది. హిందూ సమాజంలో ఏ వర్గం వెనుకబడినా అది మొత్తం సమాజం వెనుకబడినట్లేననే భావనతో సామాజిక సమరసతకు ప్రాధాన్యం ఇవ్వడం అవసరం. కుల, ప్రాంత, భాషా భేదాలకు అతీతంగా ప్రతి హిందువూ పరస్పరం సోదరభావంతో మెలగాలి. ఇదే సనాతన ధర్మం మనకు నేర్పే మానవీయ విలువ. నేడు హిందువులు ప్రపంచంలోని అనేక దేశాల్లో నివసిస్తున్నారు. విదేశాల్లో జన్మించిన హిందూ యువతారానికి భారతీయ సంస్కృతి, కుటుంబ విలువలు, పండుగలు, సంప్రదాయాలు, దేవాలయాలు, ధార్మిక వారసత్వం గురించి అవగాహన కల్పించడం ఒక ముఖ్యమైన బాధ్యత. ఈ నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందూ సమాజాన్ని అనుసంధానించే వేదికగా విశ్వహిందూ పరిషత్ పాత్ర మరింత ప్రాధాన్యాన్ని సంతరించుకుంటోంది. 'ప్రపంచంలో ఎక్కడ హిందువు ఉన్నా.. అతని సాంస్కృతిక మూలాలు భారతీయ సనాతన సంప్రదాయంతో అనుసంధానమై ఉండాలి' అనే భావనను బలపరచడం అవసరం. భారత భవిష్యత్తు యువత చేతుల్లో ఉంది. సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక విద్యతో పాటు మన సంస్కృతి, చరిత్ర, కుటుంబ విలువలు, దేశభక్తి, సేవాభావం, ధర్మబద్ధమైన జీవన విధానం గురించి కూడా యువత తెలుసుకోవాలి. ధర్మం అంటే కేవలం దేవాలయానికి వెళ్లడం లేదా పూజలు చేయడం మాత్రమే కాదు. ధర్మం అంటే సత్యం, న్యాయం, కర్తవ్యం, సేవ, త్యాగం, పరస్పర గౌరవం, సమాజం పట్ల బాధ్యత. ఈ విశాలమైన ధర్మ భావనను యువతలో పెంపొందించడమే నేటి అవసరం. హిందూ సమాజంలోని ప్రతి కుటుంబం ధర్మం పట్ల అవగాహన కలిగి ఉండాలి. ప్రతి గ్రామంలో ధర్మస్ఫూర్తి పెరగాలి. ప్రతి యువకుడిలో సేవాభావం పెంపొందాలి, ప్రతి కుటుంబంలో సంస్కారం విలసిల్లాలి. ప్రతి హిందువూ మరో హిందువును తన సోదరుడిగా భావించే పరిస్థితి ఏర్పడాలి. శ్రీకృష్ణుడు గీతలో చేసిన కర్తవ్యబోధనే మనకు మార్గదర్శకం. ధర్మం కోసం పనిచేసే ప్రతి వ్యక్తి, సమాజ సేవలో పాల్గొనే ప్రతి కార్యకర్త, సంస్కృతి పరిరక్షణకు కృషి చేసే ప్రతి కుటుంబం... హిందూ సమాజ భవిష్యత్తుకు ఒక బలమైన పునాది. ఈ పవిత్ర శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా, విశ్వహిందూ పరిషత్ 62వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని "హిందవః సోదరాః సర్వే" (హిందువులందరూ సోదరులే) అనే భావంతో హిందూ సమాజం మరింత సంఘటితం కావాలని, సనాతన ధర్మం శాశ్వత విలువలను ప్రపంచంలోకి మరింత బలంగా చాటాలని మనమందరం సంకల్పిద్దాం.

# కొత్త రాహుల్, పాత కాంగ్రెస్!



పక్షం రోజుల క్రితం నేను పూణేలో ఉన్నాను. ఒక అసాధారణ దృశ్యం నా కళ్లను కమ్మివేసింది. ఎటుచూసినా ఒకే వ్యక్తి ముఖం. ఆ వ్యక్తి రాహుల్‌గాంధీ. భారతీయ జనతా పార్టీ పాలనలో ఉన్న ఒక రాష్ట్రంలో, అందునా కాంగ్రెస్ పునరుజ్జీవ సూచనలు ఏ మాత్రం కనిపించని మహారాష్ట్రలో దేశ ప్రతిపక్షనేతకు ఏమిటీ ప్రాధాన్యం?

యువ భారతీయులతో సంభాషించేందుకు రాహుల్‌గాంధీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'ఛాత్రోంజ్ కి గుంజ్' కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 22న పూణేలో సభ జరిగిన సందర్భమది. స్థానిక కాంగ్రెస్ శ్రేణులు భూమ్యాకాశాలను ఏకం చేసి రాహుల్ సభకు ప్రచారం కల్పించారు. జెన్ జీ తరం యువతలను లక్ష్యంగా చేసుకుని నిర్వహించిన ఆ సభలో రాహుల్ ఇలా అన్నారు: "మీకు మీ తండ్రితో, సోదరుడితో, భర్తతో, కుమారుడితో అనుబంధం ఉండవచ్చు. అయితే మీరు వాళ్లకు చెందినవారు మాత్రమే కాదు. మీరు మీకు మాత్రమే చెందుతారు. మీపై పురుషుల పెత్తనాన్ని, నియంత్రణను ఎంతమాత్రం భరించవద్దు. పితృస్వామ్యం బంధనాలను బద్దలుగొట్టండి". స్ఫూర్తిదాయక పిలుపు అది, సందేహం లేదు. రాహుల్ రాజకీయాలతో మీరు ఏకీభవించవచ్చు లేదా విభేదించవచ్చు. మీరు కాంగ్రెస్‌ను సమర్థించవచ్చు లేదా వ్యతిరేకించవచ్చు. అయితే ఒక ప్రధాన రాజకీయ పార్టీ వేదికపై పురుషాధిక్యత్యాన్ని బహిరంగంగా విమర్శించడం బహుశా ఇదే మొదటిసారి. ఏమైనా ఇటీవల బహిరంగ సభలలో రాహుల్ ఉపన్యాసాల బాణీ మారిందనేది స్పష్టం. పూణేలో రాహుల్ ప్రసంగాన్ని ప్రత్యక్షంగా విన్న యువతులు, మహిళలే కాదు, మాధ్యమాల ద్వారా ఆ సందేశాన్ని తెలుసుకున్న ఇతర స్త్రీలు కూడా రాహుల్‌ను సమర్థించారు, అభినందించారు. అయితే ఒక ప్రశ్న: రాహుల్ పిలుపునకు ఉత్సాహంగా స్పందించిన నవతరం యువతులలో ఎంతమంది 2029 లోక్‌సభ లేదా మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్‌కు ఓటు వేయనున్నారు? కచ్చితంగా తెలియదు. ఎందుకంటే ప్రేక్షకులు, శ్రోతలు, వీక్షకులను ఆకట్టుకోవడం వేరు, ఎన్నికలలో విజయం సాధించడం వేరు. చాలా తేడా ఉంది. రాహుల్‌కు మహిళల మద్దతు పెరిగి ఉండవచ్చుగానీ... కాంగ్రెస్ పార్టీ పరిస్థితిలో మాత్రం మార్పులేదు. ఇప్పటికైతే ఆ మార్పు కనిపించడమే లేదు. అందుకు కారణమేమిటో చెబుతాను. పూణే తరువాత కొద్ది రోజులకు గోవా వెళ్లాను. ఇది బీజేపీ పాలనలో ఉన్న రాష్ట్రమే. వచ్చే ఏడాది ప్రథమార్థంలోనే ఎన్నికలకు వెళ్లనున్నది. అయినా కూడా అక్కడ కాంగ్రెస్ వ్యవహారాలు ఎన్నికల సమర సన్నద్ధంగా లేవు. ప్రధాన ప్రత్యర్థిపై కంటే తనపై తానే అంతర్గతంగా పోరాడుకోవడంలో కాంగ్రెస్ నిమగ్నమై ఉంది. బీజేపీని ఓడించి తీరాలనే లక్ష్యం కాంగ్రెస్‌కు దృఢంగా ఉంటే అందుకు ఒక విశాల రాజకీయ సంకీర్ణాన్ని నిర్మించడం అత్యవసరం. మరి కాంగ్రెస్ ఆ దిశగా ఆలోచిస్తున్నదా? లేదు. జాతీయస్థాయిలో ప్రతిపక్షాల సమైక్యత గురించి కాంగ్రెస్ విశేషంగా మాట్లాడుతోంది. అయితే ప్రతి రాష్ట్రంలోనూ సంస్థాగత ఐక్యత నెలకొల్పుకోవడానికి ఆ పార్టీ నానా ప్రయాసలుపడుతోంది. కర్ణాటకకు వెళ్లాం. కాంగ్రెస్ పాలనలో ఉన్న పెద్ద రాష్ట్రాలలో అది ఒకటి. ఆ రాష్ట్రంలో కాంగ్రెస్‌కు కార్యకర్తల బలం అమితం. ప్రజల మద్దతు కూడా బాగు ఉంది. ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పార్టీకి కొత్త జీవసత్వాలు సమకూర్చారు. అయితే ఆయన మంత్రి మండలిని చూడండి. 33 మందిలో ఒక్క మహిళ కూడా లేదు! రాహుల్‌గాంధీ పూణేలో యువతుల ముందు నిలబడి మహిళా సాధికారత, సమాన అవకాశాలు, పితృస్వామ్య నియంత్రణ వ్యవస్థలను బద్దలుకొట్టడం గురించి భావోద్వేగంతో మాట్లాడారు కదా. మరి కాంగ్రెస్ ప్రభుత్వాల పరిపాలనా పద్ధతుల్లో ఆ ఉదాత్త సందేశం ప్రతిబింబించకపోతే ఎలా? ఈ ఆచరణరాహిత్యమే కాంగ్రెస్‌కు అతిపెద్ద సమస్య. దేశాభ్యుదయం గురించి కాంగ్రెస్ నాయకులు సరైన విషయాలనే మాట్లాడుతున్నారు. అయితే ముఠాల కలహాలతో శిథిలమైన ఆ జాతీయ పార్టీ తన మాటలను చేతల్లో చూపించలేకపోతోంది. పంజాబ్‌కు వెళ్దాం. ఈ రాష్ట్రంలోనూ కొద్ది నెలల్లోనే అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ముఠాల కుమ్ములాటలు మరింతగా హెచ్చరిల్లుతున్నాయి. పంజాబ్‌లోనే కాదు, ప్రతి రాష్ట్రంలోనూ కాంగ్రెస్ కథ అదే తీరులో ఉన్నది. ప్రత్యర్థి బీజేపీకి వ్యతిరేకంగా ప్రయోగించవలసిన రాజకీయ శక్తి సామర్థ్యాలు నాయకుల అంతర్గత కలహాలతో వ్యర్థమైపోతున్నాయి. కాంగ్రెస్ సంస్థాగత నిర్మాణాలలో కూడా పురుషుల ప్రాబల్యమే స్పష్టంగా కనిపిస్తున్నది. 2022లో ఉదయ్‌పూర్ చింతన్ శిబిర్‌లో చేసిన వాగ్దానాలు ఏమిటో గుర్తుచేసుకోండి. యువ నాయకులకు మరింత ప్రాతినిధ్యం కల్పిస్తామన్న ఆ హామీ నెరవేరిందా? పార్టీ, దాని అనుబంధ సంఘాల పదవులలో యాభై ఏళ్ల వయసులోపు వారినే అత్యధికంగా నియమించేందుకు ఉదయ్‌పూర్‌లో నిర్ణయం తీసుకోలేదా? ఈ నిర్ణయాన్ని అమలుపరిచారా? ఓబీసీలు, దళితులు, ఆదివాసీలకు మరింత కీలక భాగస్వామ్యం కల్పిస్తామని కూడా అక్కడ హామీనిచ్చారు. ఈ వాగ్దానం ఏ మేరకు నెరవేరింది? ఇది, ప్రజలకు కాంగ్రెస్ కనిపిస్తున్న తీరుకు సంబంధించిన ప్రశ్న కాదు. విశ్వసనీయతకు సంబంధించిన ప్రశ్న. అలనాటి భారతదేశ పరిస్థితులకు అనుగుణంగా మాత్రమే కాంగ్రెస్ వ్యవహారాలు ఇప్పటికీ నడుస్తున్నాయి. ఈనాటి భారతదేశం పూర్తిగా భిన్నమైనది. ఈ నవ రాజకీయ భారతదేశాన్ని విశ్వసించాలని యువ ఓటర్లకు చెప్పగలిగే నైతిక అర్హత కాంగ్రెస్‌కు ఉన్నదా? మోదీ-అమిత్ షా నేతృత్వంలోని బీజేపీ ఇటీవలి దశాబ్దాలలోని ఎన్నికలలో అప్రతిహతంగా విజయాలు సాధిస్తున్న మహాశక్తివంతమైన రాజకీయ వ్యవస్థ. కేవలం ప్రసంగాలతో ఆ వ్యవస్థను ఎదుర్కొని విజయం సాధించగలగడం కల్ల.

అయితే ఇక్కడ రాహుల్‌గాంధీకి కొంత ఘనత దక్కాలి. గత కొన్ని సంవత్సరాలుగా ఆయన యువ భారతీయుల ఆవేదన, ఆందోళన, ఆకాంక్షల గురించి పదే పదే మాట్లాడుతున్నారు. యువత సమస్యల పట్ల సానుభూతి మాత్రమే కాదు, స్పష్టమైన అవగాహన కూడా ఆయన మాటల్లో వ్యక్తమవుతోంది. నిరుద్యోగం, అసమానతలు, సంపద కేంద్రీకరణ, పోటీ పరీక్షల ఒత్తిడి, కుంచించుకుపోతున్న ఉద్యోగ మార్కెట్... ఇత్యాది విషయాలలో సమాజంలో సర్వత్రా అసంతృప్తి ఉంది. ప్రధాన స్రవంతికి చెందిన మరే రాజకీయ నాయకుడి కంటే రాహుల్ ఆ అసంతృప్తిని ఎక్కువగా పట్టించుకుంటున్నారు. దానిని తొలగించేందుకు శ్రద్ధ చూపుతున్నారు. ఇది ప్రజలు గుర్తించిన వాస్తవం. మరి, యువ భారతీయులతో తాను మాట్లాడే విధానాన్ని రాహుల్ మార్చుకోగలిగినప్పుడు కాంగ్రెస్ తన పనితీరును ఎందుకు మార్చుకోలేకపోతోంది?

vaartha sandhya
వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు
vaarthasadhya@gmail.com
epaper.vaarthasadhya.com

# కరీంనగర్‌లో ఘనంగా ఏఐటీయూసీ రాష్ట్ర 4వ మహాసభలు

**-జగిత్యాల జిల్లా లో ఏఐ టియుసి నీ బలోపేతం చే స్తాం జిల్లా ఏఐటీయూసీ అ ధ్యక్షుడు ఎశమేని గణేష్**



**మెట్ పల్లి (వార్త సంధ్య) సెప్టెంబర్ 7**
జగిత్యాల జిల్లా నుంచి భా రీగా తరలివచ్చిన కార్మికు లు, ప్రజాసంఘాల నాయ కులు కరీంనగర్ పట్టణంలో జరుగుతున్న ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర 4వ మహా సభల్లో జగిత్యాల జిల్లా నుంచి కార్మికులు, ప్రజాసం ఘాల నాయకులు, వివిధ రంగాల సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు అధిక సం ఖ్యలో పాల్గొన్నారు.ఏఐటీ యూసీ జగిత్యాల జిల్లా అ ధ్యక్షుడు ఎశమేని గణేష్, ప్ర ధాన కార్యదర్శి ఎండి ము క్రం ఆధ్వర్యంలో జిల్లా నుం చి భవన నిర్మాణ కార్మికు లు, బీడీ కార్మికులు, మున్సి పల్ కార్మికులు, హమాలీ లు,అంగన్వాడీ సిబ్బంది, మిడ్‌డే మీల్స్ కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికు లు, నేషనల్ హెల్త్ స్కీం సి బ్బంది, ఆశా వర్కర్లు,సివిల్ సప్లయ్,తదితర రంగాలకు చెందిన కార్మిక సంఘాల అ ధ్యక్ష, కార్యదర్శులు, ప్రతి నిధులు పెద్ద సంఖ్యలో మ హాసభలకు తరలివచ్చారు. కార్మికుల హక్కుల పరి రక్షణ, కనీస వేతనాల అమ లు, ఉద్యోగ భద్రత, సామా జిక భద్రత, అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం, కాంట్రాక్ట్ కార్మికుల సమ స్యల పరిష్కారం వంటి అం శాలపై మహాసభల్లో విస్తృ తంగా చర్చలు జరుగుతు న్నాయి.ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ దేశం లోనే అత్యంత పురాతన కా ర్మిక సంఘాల సమాఖ్యల్లో ఒకటి.కార్మికుల హక్కులు, మెరుగైన వేతనాలు, పని ప్ర దేశాల్లో భద్రత, కార్మిక సంక్షే మం కోసం ఏఐటీయూసీ ద శాబ్దాలుగా పోరాటాలు ని ర్వహిస్తోంది. వివిధ ప్రభు త్వ, ప్రైవేటు, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మి కులను సంఘటితం చేస్తూ వారి సమస్యలపై ఉద్యమా లు కొనసాగిస్తోంది.ఈ సం దర్భంగా జగిత్యాల జిల్లా నాయకులు మాట్లాడుతూ, కార్మిక వర్గ సమస్యలపై ఐ క్య పోరాటాలను మరింత బలోపేతం చేయడానికి రా ష్ట్ర మహాసభలు దిశానిర్దే శం చేస్తాయని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని రంగాల కా ర్మికులను సంఘటితం చేసి, వారి హక్కుల సాధన కోసం భవిష్యత్‌లో మరిన్ని పోరా టాలు నిర్వహిస్తామని తెలి పారు ఈ కార్యక్రమంలో ఏ ఐటియుసి బీడీ కార్మిక సం ఘం గౌరవాధ్యక్షుడు ఎండి మౌలానా, ఏ ఐ టి యు సి జిల్లా గౌరవాధ్యక్షుడు సు తారి రాములు, కోశాధికారీ ఏం. సాయిశ్వరి, మున్సిప ల్ కార్మిక సంఘం జిల్లా జన రల్ సెక్రటరీ ఎం.డి ఉస్మాన్, హమాలి సంఘం జనరల్ సెక్రెటరీ, ఇరుగురాల భూమే శ్వర్, అంగన్వాడి జిల్లా సెక్రె టరీ కొక్కుల శాంత,యెన్నం రాదా,మిడ్ డే మిల్స్, నా యకురాలు సరస్వతి, రజా క్ బీడీ కార్మిక సంఘం నా యకులుఅందే వంశీ తది తరులు పాల్గొన్నారు

# కాశీబుగ్గ శివాలయాన్ని పుణ్యక్షేత్రంగా తీర్చి దిద్దేందుకు కృషి

**మజ్లిస్ పార్టీ సీనియర్ నేత, మాజీ కార్పొరేటర్ మండగిరి స్వామియాదవ్**

**-అన్నదానంలో పాల్గొన్న కొత్త నవీన్ కుమార్ గౌడ్, నిర్మల నీలకంఠం గౌడ్ తదితరులు**







**హైదరాబాద్, (వార్త సంధ్య) సెప్టెంబర్ 7**
మూసీనది ఒడ్డున గల చారిత్రక కాశీబుగ్గ దేవాలయాన్ని భక్తుల సౌకర్యార్థం మరింత విస్తరించడంతో పాటు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టేందుకు కృషి చేస్తామని మజ్లిస్ పార్టీ సీనియర్ నేత, మాజీ కార్పొరేటర్ మండగిరి స్వామియాదవ్ పేర్కొన్నారు. శ్రావణమాసం చివరి సోమవారాన్ని పురస్కరిం, చుకొని మూసీనది ఒడ్డున గల చారిత్రాత్మక కాశీబుగ్గ శివాలయంలో స్వామియాదవ్ కుటుంబీకులతో కలిసి జియాగూడ నుంచి పాదయాత్రగా తరలివెళ్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో స్వామియాదవ్ మాట్లాడుతూ ఇప్పటికే కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్మెహియుద్దీన్ సహకారంతో ఈ ఆలయంలో కొంత అభివృద్ధి పనులు చేయించామని వివరించారు. ఈ ఆలయాన్ని ఓ పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ జాగృతి సంస్థ బాబన్న, ఆలయ ప్రతినిదులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.సురాభాండేశ్వర గౌండ్లమఠం మల్లిఖార్జునస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు శ్రావణమాసం చివరి సోమవారాన్ని పురస్కరించుకొని పురానాపూల్ రహీంపురాలోని సురాభాండేశ్వర గౌండ్ల మఠం మల్లిఖార్జునస్వామి, కాత్యాయని అమ్మవారికి అభిషేకం, అలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పక్కనే గల కౌండిన్య భవన్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల పాలకమండలి ప్రధానకార్యదర్శి కొత్త నవీన్కుమార్ గౌడ్, సలహాదారులు నిర్మల నీలకంఠంగౌడ్, కోశాధికారి మనుజెందర్ గౌడ్, ప్రతినిదులు కొత్త ప్రవీణ్కుమారి డ్, యజ్ఞేశ్వరౌడ్, పంచాల అశోక్ గౌడ్, సందీప్ గౌడ్, ఎన్.ప్రవీణ్ గౌడ్ తదితరులు ఉత్సవాలను పర్యవేక్షించారు.

# కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనలో హామీల జాడ శూన్యం

**-మహాధర్నాలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు**

**-బాన్సువాడ అభివృద్ధి కేసీఆర్ హయాంలోనే**

**-వాగ్దాటితో ధ్వజమెత్తిన బాజిరెడ్డి గోవర్ధన్**



**కోటగిరి / పోతంగల్ (వార్త సంధ్య) సెప్టెంబర్ 7**
బాన్స్వాడ నియోజకవర్గంలోని పొతంగల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. అనంతరం రోడ్డుపై బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మహాధర్నా నిర్వహించారు. వెయ్యి రోజుల పరిపాలనను ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు తోట ఆగన్న మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ సంపూర్ణంగా అమలు చేయలేదని మండిపడ్డారు.
రైతు రుణమాఫీ, రైతుభరోసా అర్ధాంతరంగా మిగిలిపోయాయని తెలియజేశారు. మహిళలకు ఆర్థిక సాయం, యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి హామీలు ఇచ్చి మర్చిపోయారని పేర్కొన్నారు. హామీలను అమలు చేసే వరకు బీఆర్ఎస్ ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. బాన్సువాడ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి అంతా గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం కేసీఆర్ మంజూరు చేసిన నిధులతోనే జరిగిందని ప్రజలకు గుర్తుచేశారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని హామీల విషయంలో అబద్దాలు చెప్పడం మానుకోవాలని తనదైన వాగ్దాటితో బాజిరెడ్డి గోవర్ధన్ ధ్వజమెత్తారు.అసెంబ్లీ సమావేశాలకు వెళ్లకుండా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించే ప్రతిపక్ష ఎమ్మెల్యేలను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని అవమానించడమేనని మండిపడ్డారు. అరెస్టులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ జుబేర్, మాజీ రైతుబంధు అధ్యక్షుడు అంజిరెడ్డి, మోరల్ శ్రీనివాస్‌రావు, తెల్ల రవికుమార్, సుదం నవీన్, హకీమ్, ఆరిఫ్, ఎజాజ్, ఫారుక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డ పుట్టిందంటే రూ.5 వేల కానుక

**-హకీమ్ ను అభినందించిన బాజిరెడ్డి గోవర్ధన్**

**-తాత కానుకగా కొనియాడారు**



**కోటగిరి / (వార్త సంధ్య) సెప్టెంబర్ 7**
పోతంగల్ మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజలకు అండగా ఉంటూ సామాజిక సేవ కార్యక్రమాలను నేటికీ కొనసాగిస్తూనే ఉన్నారు. ఆడబిడ్డల జననాన్ని ప్రోత్సహించాలనే సంకల్పంతో సామాజిక సేవకర్త మండల బీఆర్ఎస్ నాయకుడు ఎంఏ హకీమ్ చేపట్టిన ఈ సేవా కార్యక్రమం ప్రశంసనీయమైనదని చెప్పుకుంటున్నారు. మండలంలో నిరుపేద కుటుంబంలో తొలి కాన్పులో ఆడబిడ్డ పుడితే రూ.5 వేల నగదు కానుక అందజేస్తానని ప్రకటించిన ఎం ఏ హకీమ్. మనుమరాలుకు ఇచ్చే తాత కానుకగా మండల నాయకులు ప్రజలు కొనియాడారు. అందులో భాగంగా సోమవారం రోజున ఓ కుటుంబానికి చీర రవిక కనులతో పాటు రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ చేతుల మీదుగా నగదు కానుకను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ ఆడపిల్లల జననాన్ని భారంగా భావించకుండా వారిని సమానంగా ఆదరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆడబిడ్డల పట్ల సమాజంలో అవగాహన పెంచేందుకు హకీమ్ చేస్తున్న సేవ అభినందనీయమన్నారు.

## దళిత సమాజానికి క్షమాపణ చెప్పాలి



**దేవరకొండ (వార్త సంధ్య) సెప్టెంబర్ 7**
అసెంబ్లీ స్పీకర్ స్థానంలో ఉన్న దళిత బిడ్డను, రాజ్యాంగ బద్ధమైన పదవిని ఉద్దేశించి బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అత్యంత అసభ్యకరంగా, జుగుప్సాకరంగా మాట్లాడటాన్ని నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు యేకుల సురేష్ తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీ నేతగా, ప్రజాస్వామ్య బద్ధంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ పక్షాన నిలబడి ఆయన బిఆర్ఎస్ నాయకుల తీరుపై విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా యేకుల సురేష్ మాట్లాడుతూ... “తెలంగాణ శాసనసభకు, నాలుగు కోట్ల ప్రజల ఆత్మగౌరవానికి స్పీకర్ స్థానం ఒక నిలువెత్తు నిదర్శనం. అటువంటి అత్యున్నతమైన స్థానంలో ఉన్న ఒక దళిత నాయకుడిని, వారి కుటుంబాన్ని ఉద్దేశించి ఎమ్మెల్సీ తాతా మధు వాడిన భాష సభ్య సమాజం తలవంచుకునేలా ఉంది. ఇది కేవలం స్పీకర్ కి జరిగిన అవమానం కాదు, మొత్తం దళిత, గిరిజన సమాజానికి మరియు తెలంగాణ ఆత్మగౌరవానికి జరిగిన ఘోర పరాభవం” అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార దాహంతో, ఓటమి భయంతో బిఆర్ఎస్ నాయకులు విచక్షణ కోల్పోయి ప్రవర్తిస్తున్నారని ఆయన విమర్శించారు. రహస్య సమావేశాలు ఏర్పాటు చేసి, తమ పార్టీ నాయకులను ప్రజాస్వామ్య వ్యవస్థలపైకి, స్పీకర్ స్థానంపైకి ఉసిగొల్పుతున్న బిఆర్ఎస్ నాయకులు ఈ దారుణమైన చర్యకు పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా డిమాండ్ చేసినట్లుగా బిఆర్ఎస్ నాయకులు తక్షణమే తెలంగాణ ప్రజలకు, దళిత సమాజానికి సభాముఖంగా బేషరతుగా క్షమాపణ చెప్పాలని స్పష్టం చేశారు.

## వ్యాపారులు, ప్రజలను వేధిస్తే కఠిన చర్యలు కేపీహెచ్‌బీ సీఐ హెచ్చరిక





**వార్తా సంధ్య కూకట్‌పల్లి :**
కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలోని వ్యాపార సంస్థలు, ప్రజలనుంచి బలవంతపు వసూళ్లకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కేపీహెచ్‌బీ పోలీసులు స్పష్టం చేశారు. ఏసీపీ ఆదేశాల మేరకు కేపీహెచ్‌బీ పరిధిలోని ట్రాన్స్‌జెండర్లతో పోలీసులు ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు స్పష్టమైన సూచనలు, హెచ్చరికలు జారీ చేశారు.

**ఈ సందర్భంగా పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం:**
నూతనంగా ప్రారంభించే షాపులు, వ్యాపార సంస్థల వద్ద యజమానులు, సిబ్బంది లేదా ప్రజలను డబ్బులు ఇవ్వాలని ఒత్తిడి చేయడం, బెదిరించడం లేదా ఇబ్బంది పెట్టడం వంటి చర్యలకు పాల్పడకూడదు.రాత్రి వేళల్లో ప్రధాన రహదారులు, షాపుల వద్ద ప్రజలను అడ్డుకోవడం, వారి పట్ల దురుసుగా ప్రవర్తించడం లేదా ఇబ్బంది కలిగించేలా డబ్బులు వసూలు చేయడం పూర్తిగా నేరం.ప్రజలకు, వ్యాపారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా శాంతియుతంగా ప్రవర్తించాలని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని సూచించారు.
ఈ సూచనలను ఉల్లంఘించి బలవంతంగా డబ్బులు వసూలు చేసినా, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడినా సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భవిష్యత్తులో ఎటువంటి ఫిర్యాదులకు తావులేకుండా ప్రవర్తించాలని పోలీసులు స్పష్టం చేశారు.

## కె పి హెచ్ బి లో భారీ నిరసన సీఎం దిష్టిబొమ్మ దహనం



**వార్తా సంధ్య కూకట్‌పల్లి :**
కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచనల మేరకు కేపీహెచ్‌బీ డివిజన్‌లో బీఆర్ఎస్ శ్రేణులు భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. కేపీహెచ్‌బీ డివిజన్ మాజీ కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు, బాలాజీ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పగడాలు శిరీష బాబురావు నేతృత్వంలో ఈ ఆందోళన నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేపీహెచ్‌బీ డివిజన్‌లోని వసంత్ నగర్ పరిసర ప్రాంతాల ప్రజల ఆస్తులను ‘22-ఏ’ జాబితాలో చేర్చి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా అవసరాలకు ఉపయోగపడే భూములను వేల కోట్ల రూపాయలకు విక్రయిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరిపై విరుచుకుపడ్డారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, సంక్షేమ పథకాలను రద్దు చేసి అన్ని రంగాలను సంక్షోభంలోకి నెట్టిందని ఆరోపించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల విఫలానికి నిరసనగా 420 అడుగుల ఫ్లెక్సీతో కేపీహెచ్‌బీ టెంపుల్ బస్ స్టాప్ నుండి మూడో ఫేజ్ జయశంకర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ప్రజల జీవనోపాధికి గండి కొడుతున్న ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలి

**- బీజేపీ నేత వడ్డేపల్లి రాజేశ్వరరావు హౌస్ అరెస్ట్**



**వార్తా సంధ్య కూకట్‌పల్లి:**
రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన “ఫీజుల బకాయి – బీజేపీ లడాయి” అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. నియోజకవర్గ కార్యకర్తలతో కలిసి అసెంబ్లీకి బయలుదేరిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావును కూకట్‌పల్లి పోలీసులు సోమవారం హౌస్ అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడం వల్ల లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఫీజు బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ప్రజా సమస్యలపై శాంతియుతంగా నిరసన తెలిపేందుకు వెళ్తుంటే హౌస్ అరెస్టులు చేయడం, నాయకులను అడ్డుకోవడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్టులకు భయపడేది లేదని, విద్యార్థులకు పూర్తిగా న్యాయం జరిగే వరకు బీజేపీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# వన్ డే వన్ వార్డ్ కార్యక్రమంలో పాల్గొన్న అరెకపూడి గాంధీ

**రంగారెడ్డి** (వార్త సంధ్య) సెప్టెంబర్ 7 : మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ఫ్లాట్స్ కాలనీ జై హింద్ పార్క్ లో జరిగిన వన్ డే వన్ వార్డ్ కార్యక్రమంలో భాగంగా కాలనీలలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఐఏఎస్ అధికారి జి. సృజన, డీసీ బాలకృష్ణ, మరియు సీఎంసీ పలు విభాగాల అధికారులు , కాలనీల రేసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి సమీక్షా సమావేశం జరిపిన పియేసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.

ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ వన్ డే వన్ వార్డ్ కార్యక్రమంలో భాగంగా మాతృ శ్రీ నగర్ మరియు ఇజ్జత్ నగర్ వార్డు ల పరిధిలోని కాలనీల రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో సీఎంసీ అధికారులతో ముఖాముఖి సమావేశం నిర్వహించుకోవడం జరిగినది.కాలనీల వాసులు పలు సమస్యలను మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులను కమిషనర్ దృష్టికి , నా దృష్టికి తీసుకురావడం జరిగినది అని తెలియచేసారు.

కాలనీల సమస్యలను ప్రథమ ప్రాధాన్యత గా తీసుకొని త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడలని, పనులలో అలసత్వం ప్రదర్శించకుండా త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడలని తెలియచేసారు.

మాతృశ్రీ నగర్ మరియు ఇజ్జత్ నగర్ డివిజన్ల పరిధి లోనీ రోడ్లు, డ్రైనేజీ , విధి దీపాలు, మంచి నీటి వంటి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని, పార్క్ లను అన్ని హంగులతో, సకల సౌకర్యాలతో సుందర శోభిత వనంలు గా తీర్చిదిద్దుతామని, స్మశాన వాటిక లను అభివృద్ధి చేస్తామని, ఓపెన్ జిమ్ లు ఏర్పాటు చేస్తామని , పిల్లలు, వృద్దులు సేద తీరడానికి అనువుగా అన్ని రకాల వసతులు ఏర్పాటు చేస్తామని, కాలనీలలో



ప్రజలకు చక్కటి ఆహ్లాదకమైన ,ప్రశాంతమైన వాతావరణం కల్పిస్తామని తెలియచేసారు అదేవిధంగామాతృ శ్రీ నగర్ మరియు ఇజ్జత్ నగర్ డివిజన్ల పరిధిలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన గారి తో చర్చించడం జరిగింది , పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని, పనులలో వేగం పెంచాలని సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని,ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని, సీసీ రోడ్ల కు నిదులు మంజూరి చేయాలని, రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని గాంధీ కోరారు.

వర్షాకాలం ను దృష్టిలో పెట్టుకొని అసంపూర్తిగా మిగిలిపోయిన నాలల విస్తరణ పనులు చేపట్టాలని, నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని, పార్క్ ల అభివృద్ధి మరియు సుందరీకరణ చేపట్టాలని, పనులలో ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి కాలనీ లో పార్క్ లను అభివృద్ధి చేయాలని ,ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని గాంధీ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగినది.

ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేస్తామని, మాతృ శ్రీ నగర్, ఇజ్జత్ నగర్ వార్డ్ ల ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని, శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయ షేక్తుల కృషి చేస్తానని తెలియచేసారు.ప్రతి కాలనీలో ప్రతి ఒక్కరు ఇంటి ఆవరణలో ఇంకుడు గుంత ను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని, వర్షపు నీటి ని ఒడిసి పట్టుకోవాలని, ఇంటి ఆవరణ ప్రాంతంలో ఇంకుడు గుంత ను ఏర్పాటు చేసుకొని ప్రతి కాలనీ కి ఆదర్శంగా నిలవాలని ఒక సామాజిక బాధ్యత గా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని , మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తడి చేత పొడి చెత్తను వేరు చేసి పారిశుధ్య ఆటో సిబ్బందికి అందచేయాలని, పారిశుధ్య సిబ్బంది కాలనీలలో పేరుకుపోయిన చెత్త చెదరం ,మట్టి కుప్పలను ఎప్పటికప్పుడు తొలగించాలని, చక్కటి ఆహ్లదకరమైన వాతావరణంను అందించాలని తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో సీఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు. టౌన్ ప్లానింగ్ విభాగం, జలమండలి విభాగం మరియు నాయకులు , కార్యకర్తలు, కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలి

**-షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ డిమాండ్**

**-షాద్ నగర్ లో ప్రభుత్వ ప్రజావాణి కార్యక్రమంలో నిరసన**

**-ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిఆర్ఎస్ నిరసన, ప్రదర్శన**

**-ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వినతిపత్రం అందజేత**

**రంగారెడ్డి జిల్లా** (వార్త సంధ్య) సెప్టెంబర్ 7 కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను, హామీలను వెంటనే అమలు చేసి తీరాలని బీఆర్ఎస్ పార్టీ షాద్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ డిమాండ్ చేశారు. ఫరూఖ్‌నగర్ మండల పరిధిలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన పాల్గొని, స్థానిక ఎంపీడీవో శ్రీకాంత్‌కు విజ్ఞాపన పత్రాన్ని (మేమోరాండం) అందజేశారు. ?పట్టణ కౌన్సిలర్లు,



మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు దాటుతున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలు, 13 డిక్లరేషన్లు, 6 గ్యారెంటీలను సమర్థవంతంగా అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ?ప్రధాన డిమాండ్లను అంజయ్య పేర్కొంటూ ?మహాలక్ష్మి, పింఛన్లు మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, తులం బంగారం, ఉచిత స్కూటీలను తక్షణమే అందించాలని, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పెంచిన రూ. 4,000 పింఛన్‌ను అమలు చేయాలని కోరారు. ?రైతు సంక్షేమంలో రైతులకు 'రైతు భరోసా', పంట బోనస్, నిరంతర ఉచిత విద్యుత్ సదుపాయం కల్పించడంతో పాటు రైతు కూలీలకు ఏటా రూ 12,000 అందించాలని స్పష్టం చేశారు. ?ఉపాధి, విద్య నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతితో పాటు జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, విద్యార్థుల పెండింగ్ ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా ?స్థానిక సమస్యలలో భాగంగా నియోజకవర్గంలో ఆగిపోయిన పారిశుద్ధ్య నిర్వహణను వెంటనే పునరుద్ధరించాలని, హక్కుల కోసం ప్రశ్నిస్తున్న వారిపై అక్రమ కేసులు పెట్టడం మానుకోవాలని ప్రభుత్వానికి హెచ్చరించారు. ?నియోజక వర్గ నలుమూలల నుండి పెద్ద ఎత్తున హాజరైన బీఆర్ఎస్ శ్రేణులు, స్థానిక ప్రజాప్రతినిధులు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో నిరసన వ్యక్తం చేశారు. ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులను అధికార పార్టీ నాయకులు టార్గెట్ చేయడం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు.

# 420 హామీలను వెంటనే అమలు చేయాలి

**-హామీలు అమలు చేసే వరకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాం**

**-బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్**

**-కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసిన కేశంపేట బీఆర్ఎస్ శ్రేణులు**

**రంగారెడ్డి జిల్లా బ్యూరో,** (వార్త సంధ్య) సెప్టెంబర్ 7 వెయ్యి రోజుల కాంగ్రెస్ ప్రభుత్వ విఫల పాలనకు నిరసనగా బీఆర్ఎస్ అధిష్టానం పిలుపుమేరకు, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆదేశానుసారం కేశంపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ మండల బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి అధికారులకు వినతిపత్రం అందజేశారు.



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 420 హామీలను తక్షణమే అమలు చేయాలని వినతిపత్రంలో కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, ఉద్యోగులు, పేదలు, సామాన్య ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. వెయ్యి రోజుల పాలన పూర్తయిన నేపథ్యంలోనైనా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని వారు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, యువత,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏబీవీపీ వికారాబాద్ జిల్లా కన్వీనర్‌గా ఎన్. గణేష్ నాయక్

**జర్నలిస్ట్ డైరీ** (వార్త సంధ్య) సెప్టెంబర్ 7 అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) వికారాబాద్ జిల్లా కన్వీనర్‌గా ఎన్. గణేష్ నాయక్ ఎన్నికయ్యారు. ఖమ్మంలో సెప్టెంబర్ 5, 6 తేదీల్లో నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో ఈ నియామకం చేపట్టారు.




అల్లాపూర్ గ్రామ మాణిక్య నాయక్ తండాకు చెందిన గణేష్ నాయక్ గత ఐదేళ్లుగా సంఘంలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. గతంలో పల్లవి జూనియర్ కళాశాల అధ్యక్షుడిగా, పరిగి నగర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు. విద్యార్థి సమస్యలపై ఆయన చేసిన పోరాటాలను గుర్తించి నాయకత్వం ఈ బాధ్యతలను అప్పగించింది. ఈ సందర్భంగా గణేష్ నాయక్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడతానని, విద్యాసంస్థల్లో సంఘ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. తనకు సహకరించిన నాయకులు, కార్యకర్తలు, తల్లిదండ్రులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# కేటీఆర్ పై పోలీసుల తీరు సరికాదు

**-మహిళా ఎమ్మెల్యేల చీరలు లాగడం దుర్మార్గం**

**-పోలీసుల తీరుపై మండిపడ్డ పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**రంగారెడ్డి** (వార్త సంధ్య) సెప్టెంబర్ 7 తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణం వద్ద బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై మరియు మహిళా ఎమ్మెల్యేలపై పోలీసులు ప్రవర్తించిన తీరుపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. మహిళా ప్రజాప్రతినిధులని కూడా చూడకుండా వారిపై చేయి చేసుకోవడం, దురుసుగా ప్రవర్తించడం అత్యంత దుర్మార్గమైన చర్య అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని పోలీసులు



వాహనంలోకి బలవంతంగా ఎక్కించే క్రమంలో జుట్టు పట్టుకుని లాగడంపై మరియు ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అసెంబ్లీ ప్రాంగణంలోకి వెళ్తుండగా పోలీసులు అడ్డుకుని, ఆమె చీర లాగి అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనతో మహిళా ఎమ్మెల్యేలు తీవ్ర మనస్తాపానికి గురైన అసెంబ్లీ ముందే కంటతడి పెట్టుకున్నారని అంతే కాకుండ మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి పై, ఎమ్మెల్యే డా.సంజయ్ మరియు ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు,యాదవ రెడ్డి తదితరులపై పోలీసుల దాడి చేయడం దుర్మార్గమని అన్నారు. ప్రజల తరపున గొంతు వినిపించడానికి ఎమ్మెల్యేల,ఎమ్మెల్సిల పట్ల ఇంత క్రూరంగా, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం ప్రజాస్వామ్యంలో ఇది చీకటి రోజని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.

# తాతా మధుసూదన్ రావు బహిరంగ క్షమాపణ చెప్పాలి

**ఆంగోత్ వెంకటేష్ పవార్**

**హైదరాబాద్,** (వార్త సంధ్య) సెప్టెంబర్ 7 తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ రావు చేసిన అనుచిత వ్యాఖ్యలను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆంగోత్ వెంకటేష్ పవార్ తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిలో ఉన్న ఉన్నత నాయకుడిని ఉద్దేశించి అహంకారపూరితంగా, బాధ్యతారాహిత్యంగా వ్యాఖ్యలు చేయడం తాతా



మధుసూదన్ రావు రాజకీయ అపరిపక్వతకు నిదర్శనమని ఆయన విమర్శించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసనసభ స్పీకర్ పదవికి ప్రత్యేక గౌరవం, హోదా ఉంటాయని, ఆ స్థానాన్ని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం శోచనీయమని అన్నారు. దళిత వర్గానికి చెందిన నాయకుడు ఉన్నతమైన రాజ్యాంగ పదవిలో కొనసాగడాన్ని ఓర్వలేకనే ఇలాంటి చౌకబారు విమర్శలకు దిగుతున్నారని ఆంగోత్ వెంకటేష్ పవార్ ఆరోపించారు. ప్రతిపక్ష నాయకులు విచక్షణ కోల్పోయి అహంకారంతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రాజ్యాంగ పదవుల్లో ఉన్న వ్యక్తులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ శ్రేణులు చూస్తూ ఊరుకోబోవని ఆయన హెచ్చరించారు. తాతా మధుసూదన్ రావు వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ నాయకులపై గానీ, రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్న వ్యక్తులపై గానీ ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం చేస్తే ప్రజల పక్షాన తగిన సమాధానం చెబుతామని, తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆంగోత్ వెంకటేష్ పవార్ స్పష్టం చేశారు.

# చెన్నైలో మలేషియా విమానం అత్యవసర ల్యాండింగ్.

### 186 మంది సురక్షితం..!



**న్యూఢిల్లీ, (వార్త సంధ్య) సెప్టెంబర్ 7**
మలేషియా ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం ఒకటి చెన్నైలో అత్యవసరంగా ల్యాండ్ అయింది. ఇంధనంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో అప్రమత్తమైన పైలట్లు వెంటనే చెన్నై విమానాశ్రయాన్ని సంప్రదించి.. అనుమతి లభించగానే సురక్షింతంగా ల్యాండ్ చేశారు. అదృష్టవశాతూ విమానం ఎలాంటి ప్రమాదానికి గురవ్వలేదు. దాంతో.. అందులో ప్రయాణిస్తున్న 186 మంది, చైన్నై విమానాశ్రయ సిబ్బంది హమ్మయ్య అని ఊపిరి పీల్చుకున్నారు.మలేషియా విమానయాన సంస్థకు చెందిన విమానం సోమవారం అత్యవసరంగా చెన్నైలో ల్యాండ్ అయింది. 186 మంది ప్రయాణికులతో కౌలాలంపూర్ నుంచి చెన్నైకి బయల్దేరిన ఎంహెచ్156 గాల్లో ఉండగానే ఇంజిన్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తాయి. రెండో ఇంజిన్‌లో సమస్య ఏర్పడడంతో పైలట్లు వెంటనే చెన్నై ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌ను అప్రమత్తం చేశారు. సురక్షితంగా ల్యాండింగ్ చేసేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. దాంతో, చెన్నై విమానాశ్రయ అధికారులు హుటాహుటిన ఎమర్జెన్సీ సర్వీసులైన.. అంబులెన్స్, ఫైరింజన్లు, సీఐఎస్ఎఫ్ బృందాలను పిలిపించారు.అయితే.. పైలట్లు విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేయడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం 186 మంది ప్రయాణికులను, వారి లగేజీని దింపేశారు. ఇంధనంలో లోపం తలెత్తడానికి కారణాలను తెలుసుకునేందుకు ఢిల్లీ, చెన్నై విమానయాన అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ వారంలోనే ఇండిగో విమానాన్ని కూడా ఇలా అత్యవసర ల్యాండింగ్ చేయాల్సి వచ్చింది. సెప్టెంబర్ 1వ తేదీన గోవా నుంచి ఢిల్లీకి బయల్దేరిన 6ఈ 2102 విమానం గాల్లో ఉండగానే ఇంధనంలో సమస్య ఏర్పడింది. ఫ్లయిట్ గాల్లోకి ఎగిరిన పదిహేను నిమిషాల్లోనే ఈ సమస్య తలెత్తడంతో పైలట్లు.. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌ను సంప్రదించి సురక్షితంగా ల్యాండ్ చేశారు.

# యుద్ధ నిధుల కోసం పోర్న్ చట్టబద్ధం!

### పన్ను విధింపునకు ఉక్రెయిన్ యోచన




**న్యూఢిల్లీ, (వార్త సంధ్య) సెప్టెంబర్ 7**
రష్యాతో దీర్ఘ కాలంగా కొనసాగుతున్న యుద్ధానికి అవసరమైన నిధుల కోసం పోర్నోగ్రఫీ పరిశ్రమను చట్ట పరిధిలోకి తీసుకొచ్చి దానిపై పన్ను విధించాలని ఉక్రెయిన్ ప్రభుత్వం భావిస్తున్నది. వాల్ స్ట్రీట్ జర్నల్ కథనం ప్రకారం ఈ పన్ను వల్ల అదనంగా సుమారు రూ.236 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి సమకూరుతుంది. దీంతో సుమారు 30 వేల డ్రోన్లు కొనుగోలు చేయవచ్చు. పోర్నోగ్రఫీకి ప్రస్తుతం ఉక్రెయిన్‌లో పూర్తిగా చట్టబద్ధత లేదు. ప్రభుత్వానికి ఆదాయం పెంపొందించడంతో పాటు ఈ పరిశ్రమ ద్వారా పోలీసులు తీసుకొనే లంచాలకు అడ్డుకట్ట వేయాలనే లక్ష్యంతో దీన్ని చట్ట పరిధిలోకి తేవాలనుకొంటున్నారు.చట్టపరమైన చర్యల భయంతో ప్రస్తుతం ఈ పరిశ్రమలో పనిచేస్తున్నవారిలో చాలా మంది రహస్యంగా, విదేశాల నుంచి కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. పోర్నోగ్రఫీపై పన్ను విధించే చట్టానికి సంబంధించిన బిల్లును రెండో దశ చర్చ కోసం త్వరలో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే అవకాశం ఉన్నది. పెద్దలకు మాత్రమే పరిమితమైన ఆన్‌లైన్ కంటెంట్ వ్యాపారం ఉక్రెయిన్‌లో వేగంగా పెరుగుతున్నది. ఓన్లీఫ్యాన్స్ లాంటి వేదికల్లో పెద్ద సంఖ్యలో ఉక్రెయినియన్ క్రియేటర్లు పని చేస్తున్నారు. ఓన్లీఫ్యాన్స్ ద్వారా 2023లో 8 వేల మంది ఉక్రెనియన్లు రూ.1,237 కోట్లు సంపాదించారు.

# గ్యాస్ రీఫిల్ గడువు 25 రోజులకు తగ్గింపు

### గ్రామీణ కస్టమర్లకు ఊరట

**న్యూఢిల్లీ, (వార్త సంధ్య) సెప్టెంబర్ 7**



గ్రామీణ ఎల్‌పీజీ వినియోగదారులకు భారీ ఊరట లభించింది. దేశవ్యాప్తంగా ఏకరూపంలో గృహ వినియోగ ఎల్‌పీజీ సిలిండర్ రీఫిల్ బుకింగ్‌ల కోసం ఒకే విధమైన 25 రోజుల వ్యవధిని తక్షణమే అమలు చేయాలని కేంద్రం చమురు మార్కెటింగ్ కంపెనీలను(ఓఎంసీలు) ఆదేశించినట్టు కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు, పర్యాటక శాఖ సహాయ మంత్రి సురేష్ గోపి సోమవారం ప్రకటించారు.దీంతో గతంలో రీఫిల్ బుకింగ్‌ల మధ్య ఎక్కువ కాలం వేచి ఉండాల్సి వచ్చిన గ్రామీణ ప్రాంతాల ఎల్‌పీజీ వినియోగదారులు ఇకపై పట్టణ ప్రాంత వినియోగదారులతో సమానంగా 25 రోజుల తర్వాతే తమ తదుపరి సిలిండర్‌ను బుక్ చేసుకునే వెసులుబాటును పొందుతారు. దేశీయ ఎల్‌పీజీ సరఫరా పరిస్థితి మెరుగుపడటం, పెండింగ్‌లో ఉన్న రీఫిల్ బకాయిలు తగ్గడం వంటి కారణాలను పేర్కొం టూ కేంద్ర మంత్రి ఫేస్‌బుక్ పోస్ట్‌లో ఈ మార్పును ప్రకటించారు.

# పశ్చిమబెంగాల్ సర్కారు కీలక నిర్ణయం..

### దుర్గాపూజ వేళ లిక్కర్ బంద్..!

**న్యూఢిల్లీ, (వార్త సంధ్య) సెప్టెంబర్ 7**
దుర్గా పూజ వేడుకల నేపథ్యంలో పశ్చిమబెంగాల్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పండగలో అత్యంత పవిత్రమైన రోజైన మహా అష్టమి నాడు రాష్ట్రవ్యాప్తంగా సంపూర్ణ మద్యం నిషేధాన్ని విధిస్తున్నట్లు ముఖ్యమంత్రి సువేందు అధికారి ప్రకటించారు. ఆ రోజున భక్తులు దుర్గాదేవికి అత్యంత భక్తిశ్రద్ధలతో పుష్పాంజలి సమర్పిస్తారని, ఆ పవిత్రతను కాపాడేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టంచేశారు.ఈ ఏడాది అక్టోబర్ 19న మహా అష్టమి పర్వదినం జరగనుంది. సోమవారం కోల్‌కతాలోని మిలన్ మేళా ప్రాంగణంలో దుర్గా పూజ కమిటీలతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ముఖ్యమంత్రి ఈ ప్రకటన చేశారు. "మహా అష్టమి రోజున రాష్ట్రంవ్యాప్తంగా అన్ని మద్యం దుకాణాలు, బార్లను మూసివేయాలి. ఆ రోజున



మద్యం విక్రయాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదు" అని ఆయన తేల్చిచెప్పారు. దుర్గా పూజ ఉత్సవాల్లో భాగంగా మహా అష్టమి నాడు మద్యంపై నిషేధం విధించడం రాష్ట్ర చరిత్రలో ఇదే తొలిసారి. అదే సమావేశంలో సీఎం మరికొన్ని కీలక నిర్ణయాలను వెల్లడించారు. ఆర్థిక సహాయం అవసరమైన దుర్గా పూజ కమిటీలకు రూ.1 లక్ష చొప్పున గ్రాంటు మంజూరు చేస్తామని తెలిపారు. వీటితోపాటు ఉత్సవాల కోసం ఉచిత విద్యుత్ సరఫరా చేయనున్నట్లు, ఫైర్ సేఫ్టీ లైసెన్సుల ఫీజును పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. అయితే ఆర్థికంగా బలంగా ఉండి, పెద్ద మొత్తంలో నిధులు కలిగిన కమిటీలు స్వచ్ఛందంగా ఈ గ్రాంటును వదులుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. విగ్రహాల నిమజ్జన ఊరేగింపులో డీజే మ్యూజిక్‌ను పూర్తిగా నిషేధిస్తున్నట్లు ముఖ్యమంత్రి స్పష్టంచేశారు. అక్టోబర్ 25న లక్ష్మీ పూజ ఉన్నందున అంతకు ముందే నిమజ్జన ప్రక్రియను పూర్తి చేయాలని నిర్వాహకులకు సూచించారు. మతపరమైన మనోభావాలను కించపరిచే విధంగా పండళ్లు, థీమ్‌లు ఉండకూడదని ఆయన ఆదేశించారు. గత ప్రభుత్వం రెడ్ రోడ్‌లో ఘనంగా నిర్వహించిన పోస్ట్-పూజ కార్నివాల్‌ను కూడా ఈ ఏడాది నుంచి నిలిపివేస్తున్నట్లు ప్రభుత్వం

# విమానాలకు పోటీగా సరికొత్త రైళ్లు...

### - 600 కి.మీ. వేగంతో ప్రయాణం
### ప్రోటోటైప్‌ను ప్రదర్శించిన చైనా, జపాన్

న్యూఢిల్లీ, (వార్త సంధ్య) సెప్టెంబర్ 7
వేగంలో విమానాలతో పోటీ పడేలా చైనా, జపాన్‌లు రైళ్లను తీర్చిదిద్దుతున్నాయి. తూర్పు ఆసియాలో గంటకు 370 మైళ్ల (600 కి.మీ.) వేగంతో ప్రయాణించే ఫ్లోటింగ్ రైళ్లు, వాణిజ్య విమాన ప్రయాణానికి పోటీగా హై స్పీడ్ రైలును నిలబెడుతున్నాయి. ఈ సాంకేతిక పురోగతిలో చైనా, జపాన్ ప్రధాన కేంద్రంగా ఉన్నాయి. ఒక వాణిజ్య విమానం గంటకు 550 మైళ్ల(885 కి.మీ.) వేగంతో ప్రయాణిస్తుండగా, మ్యాగ్లెవ్ రైలు గంటకు దాదాపు 370 మైళ్ల వేగంతో దూసుకెళ్తూ ఎగురుతున్న అనుభూతిని ఇస్తున్నది. ఇది గంటకు 217 మైళ్ల(350 కి.మీ.) వేగంతో వెళ్లే సాధారణ హై స్పీడ్ రైలు వేగానికి పూర్తి భిన్నమైనది.సాంప్రదాయ బుల్లెట్ రైళ్లు, విమానయాన రంగం మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తగ్గించడానికి చైనా ప్రభుత్వ మద్దతు ఉన్న తయారీదారు సీఆర్ఆర్‌సీ గంటకు 370 మైళ్ల వేగంతో వెళ్లే మాగ్లెవ్ రైలు ప్రోటోటైప్‌ను ప్రదర్శించింది. విద్యుదయస్కాంత సస్పెన్షన్‌పై నడిచే ఈ రైలు



యాంత్రిక ఘర్షణ లేకుండా గైడ్ ట్రాక్‌కంటే కొద్ది మిల్లీమీటర్ల ఎత్తులో సునాయాసంగా తేలుతూ వెళుంది. గరిష్ఠ వేగంతో ఇరుకైన పర్వత మార్గాల్లోకి ప్రవేశించేటప్పుడు ఏర్పడే 'టన్నెల్ బూమ్' గాలి ఒత్తిడిని నివారించడానికి పోరస్, షాక్ అబ్జార్బింగ్ టన్నెల్ బఫర్‌లను రూపొందించడం వంటి సంక్లిష్టమైన ఏరోడైనమిక్ సవాళ్లను చైనా ఇంజినీర్లు అధిగమించారు. రద్దీ ఎక్కువగా ఉండే బీజింగ్ నుంచి షాంఘై కారిడార్‌లో ఈ 370 మైళ్ల మాగ్లెవ్‌ను అందుబాటులోకి తెస్తే, ప్రయాణ సమయం సుమారు 4 గంటల నుంచి 2.5 గంటలకు తగ్గుతుంది. ఇది కార్బన్ ఉద్గారాలను గణనీయంగా తగ్గిస్తూనే డోర్-టు-డోర్ ఫ్లైట్ సమయాలకు సరిసమానంగా ఉంటుంది.

**పోటీనిస్తున్న జపాన్ రైళ్లు**
షింక్యాన్సెన్‌తో ఆధునిక బుల్లెట్ రైళ్లను ప్రారంభించిన జపాన్, తన చువో షింక్యాన్సెన్ లైన్‌తో దీనికి పోటీనిస్తున్నది. సూపర్ కండక్టింగ్ మ్యాగ్నెటిక్ లెవిటేషన్ సాంకేతికతపై నిర్మించబడిన జపనీస్ టెస్ట్ రైళ్లు, ప్రయోగాత్మక ట్రాక్‌లపై గంటకు 375 మైళ్ల (603 కి.మీ.) రికార్డు వేగాన్ని అందుకున్నాయి. టోక్యో, నాగోయా, ఒసాకా నగరాలను అనుసంధానించేలా డిజైన్ చేసిన జపాన్ సిస్టమ్, అత్యల్ప ఉష్ణోగ్రతలకు చల్లబరిచిన శక్తివంతమైన నియోబియం-టైటానియం అయస్కాంతాలను ఉపయోగిస్తున్నది. ఇది 10 సెంటీమీటర్ల గ్యాప్‌లో తేలుతూ ప్రయాణిస్తుంది. స్థిరమైన లెవిటేషన్‌ను సాధ్యం చేస్తుంది. ఈ లైన్ ద్వారా టోక్యో నుంచి నాగోయా ప్రయాణం కేవలం 40 నిమిషాలకు, టోక్యో నుంచి ఓసాకాల మధ్య ప్రయాణ గంటకు తగ్గుతుంది.

# దేశం కోసం పిల్లలను కనండి.

ఏడుగురు బిడ్డల తల్లి పిలుపు!
ఏడో బిడ్డకు జన్మనిచ్చిన జపాన్ మహిళ
దేశం కోసం పిల్లలను కనాలని సోషల్ మీడియాలో పిలుపు
జపాన్ కీలక దశకు చేరుకుందన్న కోటో హషిమోటో
దేశ భవిష్యత్తు మహిళలపైనే ఆధారమని వ్యాఖ్య
జననాల పెంపునకు ప్రభుత్వ చర్యలపై సూచనలు
కాస్మెటిక్ సర్జరీలకు ప్రభుత్వ నిధులు ఇవ్వాలని ప్రతిపాదన
పెళ్లిళ్లు పెరిగితే సంతానోత్పత్తి రేటు పెరుగుతుందన్న అభిప్రాయం
జపాన్‌లో వరుసగా ఏడోసారి తగ్గిన వార్షిక జననాలు

**న్యూఢిల్లీ, (వార్త సంధ్య) సెప్టెంబర్ 7**
: జపాన్ లో సంతానోత్పత్తి రేటు అంతకంతకూ పడిపోతుండటం అక్కడి ప్రభుత్వాన్ని కలవరపెడుతోంది. ఈ నేపథ్యంలో కోటో హషిమోటో (ఖశీశీ ఝుంప్త్రఅఏశీశీ) అనే జపాన్ మహిళ ఏకంగా 7వ బిడ్డకు జన్మనివ్వడం సంచలనంగా మారింది. దేశం కోసం పిల్లలను కనాలని కూడా ఆమె సోషల్ మీడియా (రాశీఙఖుశ్రీ వీవఎఖు) వేదికగా పిలుపునిచ్చింది. తాను ఏడో బిడ్డకు జన్మనిచ్చానని, జపాన్ పౌరుడిగా ప్రయాణం ప్రారంభించిన తన బిడ్డకు అందరి ఆశీస్సులు



కావాలని ఆమె కోరింది.
'నేను 7వ బిడ్డకు జన్మనిచ్చాను. జపాన్ పౌరుడిగా ప్రయాణం ప్రారంభించిన నా బిడ్డకు మీ అందరి ఆశీస్సులు కావాలి. నా నిర్ణయానికి మద్దతు ఇచ్చి ఇప్పటికే అండగా నిలబడిన మీ అందరికీ ధన్యవాదాలు. మన దేశం కీలక దశకు చేరుకుంది. జపాన్ మహిళలు పిల్లలను కనాలి. మనదేశ ఉత్థానపతనాలు మహిళలపైనే ఆధారపడి ఉన్నాయి' అని ఆమె పేర్కొంది. సంతానోత్పత్తి రేటు పెంచేందుకు ప్రభుత్వ చేపడుతున్న చర్యలపై కూడా ఆమె తన అభిప్రాయాలను పంచుకుంది. తోడు కోసం వెతుక్కుంటున్న వారి కోసం కాస్మెటిక్ సర్జీలపై కూడా ప్రభుత్వ నిధులు వెచ్చించాలని సూచించింది. ఇలాంటి చర్యలతో జనాల ఆకర్షణీయత పెరుగుతుందని చెప్పింది. ఫలితంగా పెళ్లిళ్లు చేసుకునే జంటల సంఖ్య పెరిగి సంతానోత్పత్తి రేటు కూడా పెరుగుతుందని వివరించింది. ఇలాంటి వ్యాఖ్యలు కాంట్రవర్సీకి దారితీసే అవకాశం ఉందని తెలిసినా తన అభిప్రాయాన్ని నిక్కచ్చిగా పంచుకుంటున్నట్టు ఆమె పేర్కొన్నది. జపాన్ గణాంకాల ప్రకారం.. గత ఏడాది అక్కడ 6.71 లక్షల మంది జన్మించారు. అంతకుముందు ఏడాది 2025తో పోల్చిచూస్తే జననాల సంఖ్యలో 15 వేల మేర కోత పడింది. వార్షిక జననాల సంఖ్య తగ్గడం ఇది వరుసగా 7వ సారి. 1899 తరువాత అత్యంత తక్కువ జననాలు 2025లో నమోదయ్యాయి. ఓ దశ తరువాత జనాభా తగ్గుదలను నిలువరించడం దాదాపుగా అసాధ్యమని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో సంతానోత్పత్తి రేటు పెంచేందుకు అనేక దేశాల ప్రభుత్వాలు మహిళలకు పలురకాల ప్రోత్సాహకాలు ప్రకటిస్తున్నాయి.

# వైద్యులపై దాడి చేస్తే వెంటనే అరెస్టు

### -దవాఖానలపై రాజకీయ నాయకుల దాడులను ఉపేక్షించకండి
### -అలాంటి నిందితులను స్వేచ్ఛగా తిరగనివ్వకూడదు
### -సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, (వార్త సంధ్య) సెప్టెంబర్ 7**
మహారాష్ట్రలో వైద్యులు, దవాఖాన సిబ్బందిపై రాజకీయ నాయకుల దాడి ఘటనలపై సుప్రీంకోర్టు సోమవారం తీవ్ర ఆగ్రహం ప్రకటించింది. ఇటువంటి కేసులను తేలికగా పరిగణించలేమని, ఇందులో ప్రమేయం ఉన్నవారిని వెంటనే అదుపులోకి తీసుకోవాలని, వారిని స్వేచ్ఛగా తిరగనివ్వకూడదని సుప్రీంకోర్టు పేర్కొంది. మహారాష్ట్రలోని పాల్ఘర్‌లో ఆదివారం ఒక దవాఖానలో శివసేన కార్యకర్తలు ఒక రిసెప్షనిస్ట్‌ను చెంపదెబ్బ కొట్టి, ఒక మహిళా ఉద్యోగిని బెదిరించినట్టు ఆరోపణలు వచ్చిన ఘటన నేపథ్యంలో సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది.థాణెలోని డోంబివ్‌లిలో ఉన్న కేడీఎంసీ శాస్త్రీనగర్ దవాఖానలో వైద్యులు, సిబ్బందిపై దాడి చేశారన్న ఆరోపణలతో జూలై 6న అరెస్టయిన



శివసేన కార్పొరేటర్ రమేశ్ సుక్రియ మాత్రే దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా అటువంటి రాజకీయ నాయకులను వెంటనే అరెస్టు చేయాలని, స్వేచ్ఛగా తిరగనివ్వకూడదని సుప్రీంకోర్టు పేర్కొంది. అయితే, బాంబే హైకోర్టు తనకు బెయిల్ మంజూరు చేస్తూ విధించిన కఠినమైన షరతులను సవాలు చేస్తూ మాత్రే సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆ షరతులలో ఆయన మహారాష్ట్రలో నివసించకూడదనే ఆదేశం కూడా ఉంది. ఆయన ముంబైని సందర్శించడానికి అనుమతి కోరారు. కాగా, సోమవారం నాటి విచారణ సందర్భంగా ధర్మాసనం చేసిన తీవ్ర వ్యాఖ్యల నేపథ్యంలో మాత్రే తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి అప్పీలును ఉపసంహరించుకుంటామని కోర్టుకు తెలిపారు. వైద్యులపై దాడుల ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో పరిస్థితి రోజురోజుకూ దిగజారుతున్నది అని రోహత్గీతో జస్టిస్ విక్రమ్ నాథ్ అన్నారు. మీడియాలో వచ్చిన పాల్ఘర్ ఘటనను కూడా ధర్మాసనం ప్రస్తావించింది. నేను నా అప్పీల్‌ను ఉపసంహరించుకోవాలని భావిస్తున్నాను. 10 రోజుల్లో చార్జ్‌షీట్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. నిందితునికి త్వరలోనే శిక్ష పడుతుంది అని రోహత్గి ధర్మాసనానికి తెలిపారు. అతనికి శిక్ష పడనివ్వండి. మాకు దానితో సంబంధం లేదు. కాని ఒక సందేశం సమాజానికి వెళ్లాలి అని ధర్మాసనం స్పష్టం చేసింది. మాత్రేకు బెయిల్ మంజూరు చేస్తూ బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీల్‌ను విచారిస్తామని కూడా సుప్రీంకోర్టు సూచించింది.

వార్త సంధ్య



**హాట్ పోజులతో మత్తెక్కిస్తున్న ప్రియా వారియర్..**

# విజయ్ సేతుపతి, సాయిపల్లవి లుక్ అదిరింది.. టైటిల్ ఏంటో తెలుసా..?




తెలుగు, తమిళ భాషల్లో సూపర్ ఫ్యాన్ బేస్ ఉన్న యాక్టర్లలో టాప్‌లో ఉంటారు విజయ్ సేతుపతి, సాయి పల్లవి. ఈ ఇద్దరూ రొమాంటిక్ డ్రామాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారని తెలిసిందే. థగ్ లైఫ్ డిజాస్టర్ తర్వాత లెజెండరీ డైరెక్టర్ మణిరత్నం కాంపౌండ్ నుంచి వస్తున్న సినిమా కావడంతో అంచనాలు పెరిగిపోతున్నాయి. కాగా ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికర వార్త బయటకు వచ్చింది. ఈ మూవీకి Inji Vellam అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. లీడ్ పెయిర్‌పై డిజైన్ చేసిన మోషన్ పోస్టర్‌ను కూడా లాంచ్ చేశారు. ఈ చిత్రాన్ని 2027 జనవరిలో విడుదల చేయనున్నట్టు కూడా ప్రకటించారు. ఇప్పటికే ఈ మూవీ డిజిటల్ రైట్స్‌ను పాపులర్ ఓటీటీ ప్లాట్ ఫాం నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకుంది. ఈ చిత్రాన్ని లైకా ప్రొడక్షన్స్, ఇండియా టాకీస్ బ్యానర్లతో కలిసి మద్రాస్ టాకీస్ తెరకెక్కిస్తోంది. ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ అందిస్తున్నాడు. విజయ్ సేతుపతి ఇప్పటికే మణిరత్నంతో ఓ సినిమా చేశాడని తెలిసిందే. అయితే సాయి పల్లవి కెరీర్‌లో మణిరత్నంతో కలిసి చేస్తున్న తొలి సినిమా ఇదే. మరి బ్యాక్ టు బ్యాక్ ఫ్లాపుల మధ్య ఉన్న మణిరత్నంకు ఈ రొమాంటిక్ డ్రామా ఎలాంటి కమ్ బ్యాక్ ఇస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

# అందరిని సర్‌ప్రైజ్ చేస్తుంది



గత ఏడాది 'ఓజీ' చిత్రంతో తెలుగులో మంచి విజయాన్ని దక్కించుకుంది తమిళ సొగసరి ప్రియాంక మోహన్. తాజాగా ఈ భామ తమిళంలో మరో బంపరాఫర్‌ను సొంతం చేసుకుంది. శింబు 'అరసన్' చిత్రంలో ఆమె కథానాయికగా ఎంపికైంది. ఈ విషయాన్ని ఓ అవార్డు వేడుకలో వెల్లడించింది ప్రియాంక మోహన్. వెట్రిమారన్ ఈ చిత్రానికి దర్శకుడు. ఉత్తర చెన్నై నేపథ్యంలో గ్యాంగ్‌స్టర్ డ్రామాగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో అవకాశం రావడం పట్ల ప్రియాంక మోహన్ ఆనందం వ్యక్తం చేసింది.'వెట్రిమారన్ మేకింగ్‌స్టైల్ నాకు చాలా ఇష్టం. ఆయన ఎంచుకునే కథలు కూడా వాస్తవికతను ప్రతిబింబిస్తాయి. 'అరసన్'లో నా పాత్ర మునుపెన్నడూ చూడని రీతిలో ఉంటుంది. అందరిని సర్‌ప్రైజ్ చేస్తుంది. ఈ సినిమా కోసం నేను నార్త్ చెన్నై తాలూకు యాసను నేర్చుకున్నా' అని చెప్పింది ప్రియాంక మోహన్. 'అరసన్' చిత్రంలో విజయ్ సేతుపతి, ఆండ్రియా జెరేమియా, సముద్రఖని తదితరులు కీలక పాత్రల్ని పోషిస్తున్నారు

# రకుల్ ప్రీత్ సింగ్ రీ-ఎంట్రీకి రెడీనా ..



**-ఏడాదిన్నర తర్వాత మళ్లీ జిమ్‌లోకి, అసలు కారణం ఇదే!**


సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్ల కెరీర్‌కు ఎప్పుడు బ్రేక్ వస్తుందో చెప్పడం కష్టం. ఒకప్పుడు వరుస సినిమాలతో స్టార్ హీరోయిన్లుగా వెలిగిన వారు.. ఆ తర్వాత ఒక్కసారిగా సినిమాలకు దూరమై ప్రేక్షకులకు కనిపించకుండా పోతుంటారు. ప్రస్తుతం యంగ్ హీరోయిన్ల హవా కొనసాగుతుండటంతో పలువురు సీనియర్ హీరోయిన్లకు అవకాశాలు తగ్గుతున్నాయి. కొందరు పెళ్లి చేసుకుని కుటుంబ జీవితంలో స్థిరపడుతుండగా.. మరికొందరు బిజినెస్, ఇతర రంగాలపై ఫోకస్ పెడుతున్నారు. ఇదే సమయంలో ఒకప్పుడు టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన రకుల్ ప్రీత్ సింగ్ పేరు మరోసారి వార్తల్లోకి వచ్చింది. సినిమాలకు కొంతకాలంగా దూరంగా ఉన్న ఈ బ్యూటీ.. దాదాపు ఏడాదిన్నర తర్వాత మళ్లీ స్ట్రెంత్ ట్రైనింగ్ వర్కౌట్స్ ప్రారంభించారు.జిమ్‌లో కష్టపడుతున్న వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేయడంతో.. రకుల్ మళ్లీ సినిమాల్లోకి రాబోతున్నారా? అనే చర్చ మొదలైంది.రకుల్ ప్రీత్ సింగ్‌కు తెలుగు ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన క్రేజ్ ఉంది. కాలేజీ రోజుల్లోనే మోడలింగ్‌లోకి అడుగుపెట్టిన ఆమె.. 2009లో కన్నడ చిత్రం 'గిల్లి'తో హీరోయిన్‌గా సినీ ప్రయాణం ప్రారంభించారు. ఆ తర్వాత తెలుగు, తమిళ చిత్రాల్లో నటిస్తూ తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు. తెలుగులో 'కెరటం' సినిమాతో పరిచయమైన రకుల్.. 'వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్' తో మంచి విజయాన్ని అందుకుని ఒక్కసారిగా టాలీవుడ్‌లో క్రేజీ హీరోయిన్‌గా మారారు. అనంతరం పలువురు స్టార్ హీరోల సరసన నటించి వరుస అవకాశాలను సొంతం చేసుకున్నారు. తన గ్లామర్‌తో పాటు నటనతోనూ ఆకట్టుకున్న రకుల్.. టాలీవుడ్‌లో అగ్ర కథానాయికల జాబితాలో చోటు సంపాదించారు. తెలుగుతో పాటు బాలీవుడ్‌లోనూ సినిమాలు చేసిన రకుల్ ప్రీత్ సింగ్.. ప్రస్తుతం హిందీ చిత్రాలపై ఎక్కువగా ఫోకస్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో తన వ్యక్తిగత జీవితంలోనూ కీలక మార్పులు చోటుచేసుకున్నాయి.తాను ప్రేమించిన బాలీవుడ్ నటుడు, నిర్మాత జాకీ భగ్నానీని రకుల్ వివాహం చేసుకున్నారు. పెళ్లి తర్వాత వ్యక్తిగత జీవితానికి కూడా సమయం కేటాయిస్తూ కెరీర్‌ను కొనసాగిస్తున్నారు.అయితే కొంతకాలంగా ఆమె సినిమాల్లో పెద్దగా కనిపించకపోవడంతో అభిమానులు రకుల్ కమ్‌బ్యాక్ కోసం ఎదురుచూస్తున్నారు. అయితే గతంలో తీవ్రమైన నడుము నొప్పి కారణంగా ఆమె కొంతకాలం విశ్రాంతి తీసుకోవాల్సి వచ్చిందని తెలుస్తోంది. దీంతో వర్కౌట్స్‌కు కూడా దూరంగా ఉన్నారు.తాజాగా దాదాపు ఏడాదిన్నర విరామం తర్వాత మళ్లీ స్ట్రెంత్ ట్రైనింగ్ ప్రారంభించారు. నడుముకు బెల్ట్ ధరించి జిమ్‌లో కసరత్తులు చేస్తున్న వీడియోను రకుల్ షేర్ చేశారు. వైద్యుల సలహా మేరకు సేఫ్టీ గేర్‌తో మళ్లీ వర్కౌట్స్ మొదలుపెట్టినట్లు ఆమె వెల్లడించినట్లు సమాచారం.

# ఆ రోజు హ్యాపీగా ఫీలయ్యా!



తమిళ, తెలుగు భాషల్లో హిట్ చిత్రంగా నిలిచిన 'సర్దార్'కు సీక్వెల్‌గా రూపొందిన 'సర్దార్-2' ఈ నెల 10న ప్రేక్షకుల ముందుకురానుంది. కార్తి కథానాయకుడిగా నటించిన ఈ చిత్రానికి పీఎస్ మిత్రన్ దర్శకుడు. అన్నపూర్ణ స్టూడియోస్ ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నది. ఈ సందర్భంగా శనివారం హీరో కార్తి విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాల్ని పంచుకున్నారు. ఆయన మాట్లాడుతూ ' దర్శకుడు 'సర్దార్' కథ చెబుతూ..లుంగీ ధరించిన గూఢచారి అని చెప్పినప్పుడు వెంటనే కనెక్ట్ అయ్యాను.తాగే నీళ్లు వ్యాపారం కాకూడదని ఓ గూఢచారి చేసిన పోరాటంతో ఈ సినిమా తెరకెక్కింది. ఈ సీక్వెల్‌లో చర్చించిన పాయింట్ తొలిభాగం కంటే పదిరెట్లు ప్రభావవంతంగా ఉంటుంది. 'సర్దార్' మళ్లీ ఎందుకు తిరిగొచ్చాడనే గొప్ప ఆలోచనతో దర్శకుడు సీక్వెల్ కథను తీర్చిదిద్దాడు. ఆరంభం నుంచి ముగింపు వరకు అద్భుతమైన యాక్షన్ ఘట్టాలుంటాయి. ఇందులో నేను తండ్రీకొడుకులుగా ద్విపాత్రాభినయంలో కనిపిస్తా. ఇద్దరూ కలిసే ప్రయాణం చేస్తారు. రెండు పాత్రలు ఒకేసారి చేయడం సవాలుగా అనిపించింది. 'సర్దార్' రిలీజ్ తర్వాత నేను ఓ చోటుకి షూటింగ్‌కు వెళ్లాను. అప్పుడు ఓ ముగ్గురు విద్యార్థులు నా కారు వెనక వస్తూ 'వాటర్‌బాటిల్ ప్లాంట్స్‌ని మా ఊళ్లోకి రానివ్వం సర్' అంటూ గట్టిగా అరిచారు. ఆ రోజు చాలా హ్యాపీగా ఫీలయ్యాను. సినిమాలోని సందేశం స్కూల్ పిల్లలకు కూడా చేరువకావడం ఆనందంగా అనిపించింది. ప్రస్తుతం తెలుగులో 'హిట్-4' చేస్తున్నా. 'మార్షల్' సినిమా యాభైశాతం చిత్రీకరణ పూర్తిచేసుకుంది' అన్నారు.

# 'ది ప్యారడైజ్' విడుదల వాయిదా?




నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా నటిస్తున్న యాక్షన్ డ్రామా 'ది ప్యారడైజ్' విడుదల తేదీపై మళ్లీ నీలినీడలు కమ్ముకున్నాయి. ముందుగా ప్రకటించిన ప్రకారం సెప్టెంబర్ 24న ఈ చిత్రాన్ని విడుదల చేయాల్సి ఉండగా, కొన్ని కారణాల వల్ల వాయిదా పడే అవకాశం ఉందని టాలీవుడ్‌లో జోరుగా ప్రచారం జరుగుతోంది. పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో జాప్యం కారణంగా సినిమాను అక్టోబర్ 1వ తేదీకి మార్చాలని చిత్రబృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఫిల్మ్ నగర్ వర్గాల సమాచారం ప్రకారం, 'ది ప్యారడైజ్' క్లైమాక్స్‌లో భారీ స్థాయిలో వీఎఫ్ఎక్స్, సీజీ వర్క్ ఉంది. ఈ గ్రాఫిక్స్ పనులు అనుకున్న సమయానికి పూర్తి కావడం లేదని, అందుకే విడుదల తేదీని వాయిదా వేయాలనే ఆలోచనలో ఉన్నారని అంటున్నారు. నిర్మాత సుధాకర్ చెరుకూరి ఒక్క క్లైమాక్స్ సీజీ వర్క్ కోసమే సుమారు రూ.2 కోట్లు ఖర్చు చేస్తున్నారని, నాణ్యత విషయంలో ఏమాత్రం రాజీ పడకూడదనే ఉద్దేశంతోనే ఈ జాప్యం జరుగుతోందని సమాచారం. ఒకవేళ ఈ సినిమా అక్టోబర్ 1కి వాయిదా పడితే, బాక్సాఫీస్ వద్ద ఆసక్తికర పోటీ నెలకొననుంది. నాగవంశీ నిర్మించిన 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం. 47' అక్టోబర్ 2న విడుదల కానుంది. విశేషమేమిటంటే, 'ది ప్యారడైజ్' నైజాం హక్కుల్లో నాగ వంశీకి 25 శాతం వాటా ఉంది. గతంలో 'ది ప్యారడైజ్' కోసం ఆయన తన సినిమాను వాయిదా వేసుకున్నారు. ఇప్పుడు ఈ రెండు చిత్రాలు దాదాపు ఒకేసారి విడుదలయ్యే పరిస్థితి ఏర్పడుతోంది. అక్టోబర్ రెండో వారంలో విజయ్ దేవరకొండ 'రణబాలి', సూపర్ స్టార్ రజనీకాంత్ 'జైలర్ 2' వంటి పెద్ద సినిమాలు కూడా రానుండటంతో పోటీ మరింత తీవ్రంగా ఉండనుంది. ఇప్పటికే 'ప్యారడైజ్' సినిమా రెండుసార్లు వాయిదా పడింది. తొలుత మార్చి 26, ఆ తర్వాత ఆగస్టు 21 తేదీలను ప్రకటించి, చివరకు సెప్టెంబర్ 24ను ఖరారు చేశారు. ఇప్పుడు మరోసారి వాయిదా పడితే ఇది మూడోసారి అవుతుంది. ఇది డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.com epaper.vaarthasandhya.com. Cell : 73961 22101 , 99517 51662.